విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 27-05-2025 | సంపుటి : 11 | సంచిక : 123 | పేజీలు : 8 | వెల : రూ 3-00
కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# సీఎం చంద్రబాబు ఆదేశాలతో పొగాకు కొనుగోళ్లలో పెరిగిన వేగం



అమరావతి: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో పొగాకు కొనుగోళ్లలో వేగం పెరిగింది. పొగాకు రైతుల సమస్యలపై ఈ నెల(మే) 16వ తేదీన అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం సమీక్ష అనంతరం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. హెచ్డీబర్లే పొగాకు 75 మిలియన్ కేజీల దిగుబడి రాగా.. ఇప్పటికే 21 మిలియన్ కేజీల కొనుగోళు జరిగాయి. ఇంకా రైతుల వద్ద 54 మిలియన్ కిలోల నిల్వలు ఉన్నాయి. ఈ నిల్వల్లో 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తామని జీపీఐ, ఐటీసీ ప్రకటించింది. 30 మిలియన్ కేజీల వరకు పొగాకు కొనుగోలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రైతుల వద్దనున్న స్టాకు వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు సర్వే చేసి నమోదు చేయడానికి ప్రత్యేక మొబైల్ యాప్ను ప్రభుత్వం రూపొందించింది. పొగాకు అమ్మకాలను సమీక్షించేందుకు కంట్రోల్ రూమ్ నెంబర్ను 0863-2358531 ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొనుగోలుపై అన్ని పొగాకు కంపెనీలకు ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు. కొనుగోళ్లపై ప్రతి రెండు రోజులకు ఒకసారి తనకు నివేదించాలని అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి కొనుగోళ్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. క్వింటాల్కు రూ.12 వేల ధర తగ్గకుండా వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలని అన్నారు. సీఎం ఆదేశాలు అమలయ్యేలా చూసేందుకు కొనుగోళ్లపై 14 పొగాకు కంపెనీల ప్రతినిధులతో ఇవాళ(సోమవారం) వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించారు.

# మేడిన్ ఇండియా వస్తువులు ఉపయోగించాలి..

## వారి అభివృద్ధికి పాటు పడాలి




న్యూఢిల్లీ: దేశంలో దీపావళి, గణపతి సహా పండగ ఏదైనా సరే భారతదేశంలో తయారైన ఉత్పత్తులను ఉపయోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుజరాత్ దాహోద్లో లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ప్రజలు ఆదాయం సంపాదించి ముందుకు సాగాలంటే, ప్రతి భారతీయుడూ ఇక్కడి వస్తువులే వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మన దేశంలో తయారైన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్న వేళ, మనం దేశీయ ఉత్పత్తులను ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. రైల్వేలతో సహా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలకు చెందిన పలు ప్రాజెక్టులను మోదీ ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక చర్య కాదని, ఇది మన భారతీయ విలువలు, భావాల వ్యక్తీకరణ అని మోదీ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదాన్ని ఆశ్రయిస్తున్న వారు మోదీని ఎదుర్కోవడం ఎంత కష్టమో కలలో కూడా ఊహించలేరని మోదీ చెప్పారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా గిరిజన గ్రామాల అభివృద్ధికి సాధికారత కల్పించడానికి అనేక కొత్త పథకాలను ప్రారంభించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తు చేశారు. గిరిజన నేత బిర్సా ముండా గౌరవార్థం గిరిజన గ్రామ ఉదయ్ అభియాన్'ను ప్రారంభించినట్లు తెలిపారు. దాహోద్ లో ప్రారంభించిన ప్లాంట్లో 9,000 హార్స్పవర్ (ఊఖ) విద్యుత్ లోకోమోటివ్స్ తయారు చేయబడతాయి. ఇవి 4,500 టన్నుల బరువును 120 కిలోమీటర్ల వేగంతో తీసుకెళ్లగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ ప్లాంట్లో తయారు చేయబడిన లోకోమోటివ్స్ భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైనవి కానున్నాయి. అలాగే, ఈ లోకోమోటివ్స్ను విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంతో తయారు చేయనున్నారు. తద్వారా ఇది "మేక్ ఫర్ వరల్డ్" కార్యక్రమానికి తోడ్పాటునివ్వనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సహా తదితరులు పాల్గొన్నారు. ఈ లోకోమోటివ్స్ రెజెనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీతో రూపొందించబడ్డాయి. ఇవి శక్తి వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయి. అలాగే, డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ (కవచ్) వంటి ఆధునిక సాంకేతికతలు ఈ లోకోమోటివ్స్లో అమర్చబడ్డాయి. ఇవి రైల్వే భద్రతను మరింత పెంచుతాయి. ఈ ప్లాంట్ ప్రారంభంతో దాహోద్ ప్రాంతంలో దాదాపు 10,000 కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి. అందులో 3,500 ప్రత్యక్ష, 7,000 పరోక్ష ఉద్యోగాలు ఉంటాయి. ఈ ప్లాంట్ స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది.

# దేశంలో వెయ్యికి చేరిన కరోనా కేసులు..

## ఈ ప్రాంతాల్లో ఎక్కువగా ప్రభావం..

న్యూఢిల్లీ: ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో మళ్లీ వెలుగులోకి వస్తున్న కోవిడ్ కేసులు ఇప్పుడు ఇండియాలో కూడా మొదలయ్యాయి. ఒకటి కాదు రెండు కాదు, తాజా సమాచారం (మే 26, 2025) ప్రకారం దేశంలో వెయ్యికిపై కరోనా కేసులు నమోదైనట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కేరళ నుంచి కర్ణాటక వరకు, మహారాష్ట్ర నుంచి ఢిల్లీ వరకు కొత్తగా వెలుగులోకి వచ్చిన కరోనా కేసులు ఇప్పుడు భయపెడుతున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో మొత్తం 1009 యాక్టివ్ ఊూఎఆ19 కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరంలో దేశంలో కరోనా కేసులు 1000 దాటడం ఇదే తొలిసారి కావడం విశేషం. కోవిడ్ -19 తాజా కేసుల విషయానికి వస్తే, కేరళలో అత్యధిక సంఖ్యలో కొత్త కేసులు నమోదయ్యాయి. ఇక్కడ అత్యధికంగా 430 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత మహారాష్ట్రలో 209, ఢిల్లీలో 104, గుజరాత్లో 83, తమిళనాడులో 69, కర్ణాటకలో 47 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మరోవైపు ఉత్తరప్రదేశ్లో 15, రాజస్థాన్లో 13, పశ్చిమ బెంగాల్లో 12, ??పుదుచ్చేరిలో 9, హర్యానాలో 9, ఆంధ్రప్రదేశ్లో 4, మధ్యప్రదేశ్లో 2, ఛత్తీస్గఢ్లో 1, గోవాలో 1, తెలంగాణలో 1 యాక్టివ్ కేసులు రికార్డయ్యాయి. దీంతో భారతదేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1009కి చేరుకుంది. అండమాన్ నికోబార్, అరుణాచల్ ప్రదేశ్, అసోం, బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ వంటి కొన్ని రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎటువంటి కరోనా యాక్టివ్ కేసులు నమోదు కాలేదు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారిక వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం ఇటీవల పలు శాఖలు వీటి గురించి చర్చించాయి. వాటిలో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఔఅఆఅ), ఎమర్జెన్సీ మెడికల్ రిలీఫ్ (ఇఓఖీ) డివిజన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సెల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఎఅఓఖీ), సెంట్రల్ గవర్నమెంట్ హాస్పిటల్స్ నిపుణులు ఉన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (ఆఉఊూ) అధ్యక్షతన ఈ భేటీ జరిగింది.

# వైసీపీ హయాంలో నారా లోకేష్ ధైర్యంగా పోరాడారు



అమరావతి: మంత్రి నారా లోకేష్కు టీడీపీని ముందుకు నడిపించే లక్షణాలు ఉన్నాయని తెలుగుదేశం సీనియర్ నేత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు కావాలనే నారా లోకేష్పై 2019కు ముందు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో లోకేష్ ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. లోకేష్ లీడర్గా నిరూపించుకున్నారని ఉద్ఘాటించారు. తెలుగుదేశంతోనే ఏపీ భవిష్యత్తు ముడిపడి ఉందని అశోక్ గజపతి రాజు వెల్లడించారు. ఏబీఎన్తో అశోక్ గజపతి రాజు మాట్లాడారు. కాలంతో పాటు మార్పు అనివార్య మని.. మానవ జీవితంతో పాటు టీడీపీలో కూడా మార్పు రావాలని సూచించారు. టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత నేత నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవం కోసం పాటుపడ్డారని అన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ గుర్తింపు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. చంద్రబాబుతో పాటు తాము అందరం పార్టీని వైసీపీ నుంచి కాపాడామని అన్నారు. చంద్రబాబు విజనరీ ఉన్ననేత.. ఆయన పార్టీని ముందుకు నడిపారని కొనియాడారు అశోక్ గజపతి రాజు. ఐటీలో చంద్రబాబు చాలా మార్పులు తీసుకువచ్చారని అశోక్ గజపతి రాజు ప్రశంసించారు. యువతకు ఆత్మవిశ్వాసం కల్పించారని అన్నారు. చంద్రబాబు చాలా సంక్షోభాలను కూడా ఎదుర్కొన్నారని.. విలువలను కాపాడుతూ పోరాటం చేశారని గుర్తుచేశారు. కార్యకర్తలు కూడా అనేక త్యాగాలు చేశారని ఉద్ఘాటించారు. జగన్ పాలనలో వైసీపీ నేతలకు ఎదురు నిలబడి కార్యకర్తలు ప్రాణాలు ఇచ్చారని, వారి విలువైన సమయం టీడీపీ కోసం కేటాయించారని కొనియాడారు. విలువలు, ధర్మాన్ని కూడా కాపాడుకుంటూ కార్యకర్తలను కలుపుకొని వెళ్తే పార్టీ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు అశోక్ గజపతి రాజు. యువత, మహిళలు పార్టీలోకి ఎక్కువగా రావాలని... అందుకు అందరం కృషిచేయాలని అశోక్ గజపతి రాజు పిలుపునిచ్చారు. అప్పుడే పార్టీలో నూతనోత్తేజం వస్తుందని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచించుకోవాలని.. దేవుడు మనకు ఆలోచనాశక్తి ఇచ్చారని తెలిపారు. అందరు తమ శక్తిని ఉపయోగించి ధర్మం, విలువలు పాటించే టీడీపీకి అండగా నిలవాలని కోరారు. ధర్మం, విలువలు, కాపాడటంతోనే పార్టీ 43 సంవత్సరాలు నిలబడగలిగిందని అశోక్ గజపతి రాజు పేర్కొన్నారు.

# చెంచాలను వదిలిపెట్టం–పేర్ని నాని

విజయవాడ,వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వల్లభనేని వంశీమోహన్ను పరా మర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆరోగ్యం

బాగా లేకున్నా కూడా వంశీని ప్రభుత్వం వేధిస్తోందన్న పేర్ని నాని.. ఎన్టీఆర్ పతనానికి వంగవీటి రంగా మరణం కారణమైన తరహాలోనే వంశీకి ఏమైనా జరిగితే వంశీ మరణమే టీడీపీ ప్రభుత్వాన్ని బలి తీసుకుం టుం దంటూ హెచ్చరించారు. ప్రభుత్వానికి చెంచాగిరి చేస్తున్న ఎవరినీ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు.

# జిల్లాను టి బి రహిత జిల్లా గా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.

కర్నూలు మే 26 :-జిల్లాలో "టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి,జిల్లాను టి బి రహిత జిల్లా గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "టి.బి. ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంజూన్ 2వ తారీఖున ప్రారంభమవుతుందన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టీబీ స్క్రీనింగ్ లో భాగంగా జిల్లా లోని హై రిస్క్ ప్రజలను గుర్తించి వీరందరికి వ్యాధి లక్షణాలు ఉంటే ఔంయి టెస్ట్ చేయడం లేకుంటే చీ-ఖీజీఎ ూవబబి చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధి బయటపడినచో చికిత్సను ప్రారంబింపచేయడం జరుగుతుందని తెలిపారు.. హై రిస్క్ పాపులేషన్ను 7 బాగాలుగా విభజించడం జరిగిందన, 60 సంవత్సరాలకు పైన ఉన్న వ్యక్తులు, మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్, గతంలో ఐదు సంవత్సరాలకు ముందు టీబీ చికిత్సను తీసుకున్నవారు, పొగ త్రాగు వారు, మద్యం సేవించువారు, గనులలో పని చేయువారు, పరిశ్రమలలో పనిచేయువారు, కారాగారాలలో ఉన్నవారు, నిరాశ్రయులు, అనాథ శరణాలయాలలో ఉండువారు, ఇలాంటి చోట ఉన్న వారందరికి ఈ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధికి సంబంధించిన పది లక్షణాలను పరీక్షించడం జరుగుతుందన్నారు. నిక్షయ్ మిత్ర, ఏజీని-ఃప్ర్రజీణతిటజీతీతిలలో టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహారాన్ని అందించుటకు దాతలు - అందరు జిల్లా మరియు మండల అధికారులను, పారిశ్రామికవేత్తలను, ఎన్జీవోలను, కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన నాయకులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదు చేసుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిక్షయ్ మిత్ర ప్రతి టిబి వ్యాధిగ్రస్తునికి పోషకాహారాన్ని అందే విధంగా బాధ్యత తీసుకొని టీబీ వ్యాధి అంతం కొరకు వారి సహాయం అందించాలని కలెక్టర్ అన్నారు. స్థానిక నాయకులు, స్వయం సహాయక బృందాలు, ఆరోగ్య కమిటీలు మరియు పట్టణ/గ్రామీణ సంస్థలలో ూః అవగాహన సెషన్లను నిర్వహించడం ద్వారా సమాజంలో అవగాహన కల్పించాలని. పారిశ్రామికవేత్తలను, ఎన్జీవోలను, కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన నాయకులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదు చేసుకొని ూః రోగులు మరియు వారి కుటుంబాలను దత్తత తీసుకోవడానికి మరియు అదనపు పోషక మరియు నైతిక మద్దతును టిబి వ్యాధిగ్రస్తులకు అందించవలసిందిగా కలెక్టర్ తెలియజేశారు.

# రెచ్చిపోయిన వైసీపీ మాజీ మంత్రి.. పోలీస్ స్టేషన్లో బీభత్సం

శ్రీకాకుళం, మే 26: జిల్లాలోని వజ్రపుకొత్తూరులోని గరుడభద్రలో పోలీసులపై మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు విరుచుకుపడ్డారు. గ్రామంలో ఇరు వర్గాల మధ్య భూ వివాదం జరిగింది. వైసీపీకి చెందిన పలువురు ఆక్రమణలకు పాల్పడటంతో గ్రామస్తులు నిలదీశారు. ఈ క్రమంలో ప్రశ్నించిన వారిపై వైసీపీ నేతలు దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో విషయం తెలిసిన మాజీ మంత్రి అప్పలరాజు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సీఐ తిరుపతిరావును దుర్భాషలాడిన సిదిరి అప్పలరాజు తీరుపై సర్వాత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు బరితెగించి ప్రవర్తించిన వైసీపీ నేతలు.. అధికారం కోల్పోయినప్పటికీ అదే తీరులో వ్యవహరిస్తున్నారు. ఇంకా అధికారంలో ఉన్నామనే భావనలో ఆ పార్టీ నేతలు రెచ్చిపోతున్నారు. తాజాగా.. పోలీసులతో మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు ప్రవర్తించిన తీరు ఇప్పుడు సంచలనంగా మారింది. గతంలో విశాఖపట్నంలోని ఓ ఆశ్రమం వద్ద జరిగిన ఘటనలో పోలీసులను ఏకవచనంతో పిలుస్తూ మాట్లాడటం, అసభ్యపదజాలంతో దూషించిన అప్పలరాజు ఈరోజు కూడా వజ్రపుకొత్తూరు పోలీస్స్టేషన్ వద్ద వీరంగం సృష్టించారు. గరుడభద్ర గ్రామంలో సాయంత్రం ఓ వివాదం చోటు చేసుకుంది. ప్రధానంగా వైసీపీకి చెందిన కొంతమంది నేతలు గ్రామకంటం భూమిని ఆక్రమించుకుని అక్కడ షెడ్డు వేసేందుకు ప్రయత్నించారు. వీరి ఆక్రమణను చూసి పలువురు గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో ఫ్యాన్ పార్టీ నేతలు రెచ్చిపోయారు. అడ్డుకున్న గ్రామస్తులపై ఒక్కసారిగా కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో పలువురు గ్రామస్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై వజ్రపుకొత్తూరు పోలీస్స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అప్పలరాజు వజ్రపుకొత్తూరు పోలీస్స్టేషన్ వద్దకు కార్యకర్తలను వెంటేసుకుని వెళ్లి పోలీసులపై విరుచుకుపడ్డారు. పోలీసులను ఏకవచనంతో పిలుస్తూ దుర్భాషలాడారు. పోలీస్స్టేషన్ వద్ద మాజీ మంత్రి బీభత్సం సృష్టించారు. అంతేకాకుండా సీఐ తిరుపతిరావుపై తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు. '

# సంపాదకీయం

**మంగళవారం 27-05-2025**

## ప్రాంతీయ పార్టీల్లో పవర్ పంచాయతీలు

అధికారాన్ని చాలామంది ముళ్ళకిరీటంతో పోల్చుతుంటారు. కానీ కొంతమందికి ఆ అధికారాన్ని ఎలా వాడుకోవాలో తెలుసు. ఆ అధికారం ద్వారా ఏం చేయాలో కూడా తెలుసు. అందుకోసమే ఆ అధికారం కోసం ఏదైనా చేస్తారు.మనదేశంలో జాతీయ పార్టీల కంటే ఎక్కువగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ప్రాంతీయ పార్టీలు జాతీయస్థాయి పార్టీలను సవాల్ చేస్తూ అధికారంలోకి వస్తున్నాయి. ఓ తమిళనాడులో డీఎంకే, తెలంగాణలో రెండుసార్లు భారత రాష్ట్ర సమితి, ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్సిపి, జార్ఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్.. ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా చాలా పెద్దది. ప్రాంతీయ పార్టీలు ప్రారంభంలో రాజకీయ మనుగడ కోసం ఇబ్బందిపడినప్పటికీ.. ఆ తర్వాత అధికారాన్ని సుస్థిరం చేసుకున్నాయి. ఏకంగా జాతీయ పార్టీలను సవాల్ చేసే స్థాయి దాకా ఎదిగిపోయాయి. సీట్ల పంపకం.. టికెట్ల పొత్తు.. ఇలా అనేక విషయాల్లోనూ ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీల ముందు కాలర్ ఎగరేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇప్పుడు కేంద్రంలో ఎన్డీఏ అధికారంలో ఉన్నప్పటికీ.. కొన్ని ప్రాంతీయ పార్టీలు ఆ కూటమికి సపోర్ట్ చేస్తున్నాయి. అందువల్లే నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారుప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పవర్ పంచాయతీలు చాలానే చోటుచేసుకున్నాయి. ఇప్పుడే కొత్తగా షర్మిల తోనే మొదలు కాలేదు. ఇది కల్వకుంట్ల కవితతోనే ముగిసిపోదు.. మనదేశంలో ప్రాంతీయ పార్టీలలోనే పవర్ పాలిటిక్స్ ఎక్కువగా చోటుచేసుకున్నాయి. దీనికి బీజం సీనియర్ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ లో పడింది. నాడు ముఖ్యమంత్రిగా సీనియర్ ఎన్టీఆర్ ఉన్నప్పుడు అధికారం కోసం గొడవలు మొదలయ్యాయి. చివరికి సీనియర్ ఎన్టీఆర్ కు ఎటువంటి దుస్థితి ఎదురయిందో అందరికీ తెలుసు. చంద్రబాబు, లక్ష్మీపార్వతి మధ్య ఎలాంటి వివాదాలు చోటు చేసుకున్నాయి అప్పటి తరం వారికి బాగా తెలుసువైయస్సార్ కుటుంబంలో అధికారం కోసం ఇటీవల ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం. నాడు జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు షర్మిల కాలికి బలపం కట్టుకుని పాదయాత్ర చేశారు. చివరికి పార్టీలో తన ప్రభను కోల్పోయేసరికి అన్నపై తిరుగుజెండాను ప్రదర్శిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పార్టీ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ.. అందులో ప్రధానమైనది వైయస్ షర్మిల అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబంలోనూ అధికారం కోసం చిచ్చు రేగినట్టు తెలుస్తోంది. కవిత పార్టీలోని విషయాలపై ప్రముఖంగా ప్రస్తావించినప్పటికీ.. ఆ విషయాలు బయటకు వచ్చిన తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇప్పటిదాకా లోగోట్టు బయటకు తెలియకుండా వ్యవహరించిన గులాబీ బాస్ కుటుంబం.. ఇప్పుడు ఒక్కసారిగా కట్టు తప్పింది. ఇప్పటికైతే కవిత మరో షర్మిల అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఈ రాజకీయ సంక్షోభాన్ని కెసిఆర్ ఎలా నివారిస్తారనేది చూడాలి. అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కు అమితమైన ప్రాధాన్యాన్ని కేసీఆర్ ఇచ్చారు. ఇది సహజంగానే కల్వకుంట్ల కవితకు నచ్చలేదట. పైగా రెండవ టర్మ్ చివరి రెండు సంవత్సరాలు సంతోష్ రావు ప్రభుత్వంలో అన్ని తానై నడిపించాడట. అది కల్వకుంట్ల కవితకు ఇబ్బందికరంగా పరిణమించిందట. ఒకానొక దశలో ఈ పరిణామాన్ని కేటీఆర్ కూడా తట్టుకోలేకపోయాడట. ఇక అప్పట్నుంచి కల్వకుంట్ల కవితలో ఆగ్రహం పెరిగిపోయిందట. చివరికి హరీష్ రావు కూడా ఫామ్ హౌస్ గేట్లు తెరుచుకోలేదట. ఇక ఇటీవల పార్లమెంట్ ఎన్నికల ముందు హరీష్ రావుతో బిజెపి పెద్దలు అప్రోచ్ అయ్యారట. దీంతో అప్రమత్తమైన కేసీఆర్ హరీష్ రావుకు టచ్ లోకి వెళ్ళాడట. వాస్తవానికి కల్వకుంట్ల కవిత అరెస్టు అయిన సందర్భంగా బిజెపి పెద్దలతో కేసిఆర్ టచ్ లోకి వెళ్తే.. అతని వ్యవహార శైలి గతంలో కాంగ్రెస్ పార్టీతో ఎలా ఉందో తెలుసుకున్న కమలం పెద్దలు వద్దనుకున్నారట.అటు కేటీఆర్.. ఇటు సంతోష్ రావు వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను మనసులో పెట్టుకున్న కవిత హరీష్ రావుకి టచ్లోకి వెళ్లారట. అయితే ఈ పరిణామాన్ని ఊహించిన కేసీఆర్ హరీష్ రావుకి వర్తమానం పంపారట. అందువల్లే ఆయన ఇటీవల ఫామ్ హౌస్ కి వెళ్లి చాలాసేపు చర్చించారట. అంతేకాదు ఇటీవల కేటీఆర్ కూడా హరీష్ రావును కలవడానికి ప్రధాన కారణం కూడా ఇదేనట. ఇక కవితకు బాల్క సుమన్ కు ఇచ్చిన ప్రాధాన్యం కూడా పార్టీలో ఇవ్వడం లేదట. ఇటీవల అమెరికాలో భారత రాష్ట్ర సమితి రజతోత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఏర్పాట్లును పర్యవేక్షించడానికి బాల్క సుమన్ కేటీఆర్ ప్రతినిధిగా అమెరికా వెళ్లిపోయాడు. అయితే అమెరికాకు వెళ్లిన కవితకు అక్కడి తెలుగు సంఘాలు.. అక్కడి భారత రాష్ట్ర సమితి నాయకులు ఆహ్వానం పలకలేదట. కనీసం పట్టించుకోలేదట.. అందువల్లే కవిత ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది.మహారాష్ట్రలో శివసేన పార్టీలో ఠాక్రే కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి వివాదాలు జరుగుతున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదం అధికారాన్ని దూరం చేస్తోంది. రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన విభేదాలను ఇతర పార్టీలు క్యాష్ చేసుకుంటున్నాయి.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సమాజ్వాది పార్టీలో అఖిలేష్ యాదవ్, శివపాల్ యాదవ్ మధ్య అధికారం కోసం ఒక యుద్ధమే సాగింది. .ఇక తమిళనాడులో కరుణానిధి కుటుంబంలో అధికారం కోసం గతంలో గొడవలు జరిగాయి. కరుణానిధి చనిపోయిన తర్వాత పార్టీ మీద స్టాలిన్ పూర్తిస్థాయిలో పట్టు పెంచుకున్నాడు. కనిమొళి, అలగిరి ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. ఇప్పటికైతే స్టాలిన్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నప్పటికీ.. భవిష్యత్తు కాలంల సంకేతాలు మాత్రం కనిపిస్తున్నాయి

# టాలీవుడ్ పెద్దలు రాజకీయం

హైదరాబాద్, మే 26 టాలీవుడ్ పెద్దల తీరుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తికి గురయ్యారు. గత ప్రభుత్వం ఎంత వేధించినా.. ప్రస్తుత ప్రభుత్వం టాలీవుడ్ సమస్యల పట్ల ఎంతో సానుకూలంగా ఉంది. ఎలాంటి ప్రతిపాదన వచ్చినా అంగీకారం తెలియచేస్తోంది. అయినప్పటికీ టాలీవుడ్ ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దల పట్ల వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదమవుతోంది. సినీ పరిశ్రమ వైపు నుంచి కుట్రలు చేయడానికి కూడా వెనుకాడటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం సినీ పరిశ్రమను చూసే విధానం కూడా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీనంతటికి కారణం సినీ పరిశ్రమ పెద్దలే. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో టాలీవుడ్ చాలా సమస్యలు ఎదుర్కొంది. మినిమం టిక్కెట్ రేటును పది రూపాయలుగా ఖరారు చేశారు. అక్కడి నుంచి మెగాస్టార్ చిరంజీవి చేతులు జోడించి జగన్ ను వేడుకునే వీడియో విడుదల చేయడం వరకూ టాలీవుడ్ అనేక అవమానాలు ఎదుర్కొంది. టిక్కెట్ రేట్లు పెంచాలంటే.. హీరోలు వచ్చి వ్యక్తిగతంగా కలిసి దండాలు పెట్టుకుని వెళ్లాల్సిన అవసరం ఉండేదన్న విమర్శలు వచ్చాయి. చివరికి టిక్కెట్ రేట్లను పెంచడానికి అనేక షరతులు పెట్టారు. వ్యక్తిగతంగా వచ్చి కలిస్తేనే టిక్కెట్ రేట్లు పెంచుకోవడానికి జీవోలు వచ్చేవి.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సినీ పరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తోంది. ఇండస్ట్రీ గుర్తింపు ఇస్తామని కూడా ప్రభుత్వం టాలీవుడ్ పెద్దలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కొంత మంది టాలీవుడ్ పెద్దలు పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. అప్పటి నుంచి సినీ పరిశ్రమకు సంబంధించి ఎలాంటి అవసరాన్ని అయినా ప్రభుత్వం పరిష్కరిస్తోంది. టిక్కెట్ రేట్ల పెంపుదల జీవోలు ఇస్తోంది. షూటింగ్‌లకు అనుమతుల విషయంలో ఆలస్యం కావడం లేదు. స్వయంగా టాలీవుడ్ అగ్రహీరో డిప్యూటీ సీఎంగా ఉండటంతో సమస్యలు ఉండవనుకున్నారు. కానీ ఇప్పుడు కొంత మంది డిప్యూటీ సీఎం సినిమానే టార్గెట్ చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. థియేటర్లు యజమానుల చేతుల్లో లేవు. నలుగురు చేతుల్లోనే ఉన్నాయి. ఇప్పుడు ఆ నలుగురు కలిసి థియేటర్లు మూసేద్దామని ప్లాన్ చేశారు. అది కూడా పవన్ సినిమా ఎదురుగా ఉన్న సమయంలో. దీంతో కుట్రలేమిటో అర్థమైపోయింది. టాలీవుడ్ మీద గత ప్రభుత్వం కుట్రలు చేస్తూంటే.. ఈ ప్రభుత్వంపై టాలీవుడ్ పెద్దలే కుట్రలు చేస్తున్నారన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై స్పష్టమైన అవగాహన ఉండటంతో పవన్ కల్యాణ్ కూడా అసహనానికి గురవుతున్నారని అంటున్నారు. అందుకే తమకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనుకున్నారని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తున్నారు. థియేటర్ల విషయంలో చర్యలకు పవన్ సిద్ధమయ్యారు. ఇప్పటి వరకూ టాలీవుడ్ పెద్దలంతా కలిసి చంద్రబాబును కలవకపోవడంతో వారి ఇంటెన్షన్ ఏమిటో తెలిసిపోతుందని అంటున్నారు. ఏపీ ప్రభుత్వం పట్ల సినిమా పెద్దలు వ్యవహరిస్తున్న తీరు చూసిన తర్వాత చాలా మంది.. జగన్ లా ఉంటేనే సినిమవాళ్లకు తిక్క కుదురుతుదంని మంచిగా ఉంటే ఇలాగే రాజకీయ కుట్రల్లో భాగమవుతూంటారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ మొత్తం నలుగురి చేతుల్లో ఉందని..వారంతా కలిసి ఈ పనులు చేస్తున్నారని అంటున్నారు. టాలీవుడ్ నిర్మాతలు అడిగినట్టు టికెట్ రేట్స్ పెంచుతూ... అడిగినన్ని షోలకు అనుమతులు ఇవ్వడంలో పవన్ కళ్యాణ్ ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా ముందుకు వెళుతుంటే... ఆయన సినిమా విడుదల సమయంలో అడ్డంకులు సృష్టించడం పట్ల ఘాటుగా స్పందించారు. టాలీవుడ్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను స్వీకరించినట్టు తెలిపారు. అలాగే, థాంక్స్ చెప్పారు. ఇప్పటినుంచి వ్యక్తిగత హోదాలో వచ్చే టాలీవుడ్ నిర్మాతలను కలిసేది లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎటువంటి చర్చలకు తావు లేదని స్పష్టం చేశారు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తామని వివరించారు. సినిమా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ తీసుకు రావాలని పవన్ కళ్యాణ్ డిసైడ్ అయ్యారు. థియేటర్ల ఆదాయం, వాటి వసతుల మీద నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక గ్రూపుగా ఏర్పడి చేస్తున్న వ్యవహారాలతో పాటు ప్రేక్షకులు పెడుతున్న టికెట్ రేటు, అందుకు పొందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాలను సంబంధిత అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే చర్చించారు" అని ఏపీ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది. థియేటర్లు లీజుకు తీసుకున్న వ్యక్తుల నుంచి పన్ను సక్రమంగా వస్తుందా? లేదా? టికెట్ రేట్స్ పెంచినప్పుడు అందుకు తగ్గట్టుగా పన్ను కట్టారా? లేదా? అనేది చూడమని ఆదేశించారు.

# ఆ నలుగురిపైనే చర్చ అంతా...

హైదరాబాద్, మే 26 ( ) తెలుగు సినిమా ఇండస్ట్రీలో ప్రొడ్యూస్ చేయడం నుంచి ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ వరకు అన్ని రంగాల్లో ఉన్న నిర్మాతలు కొందరు ఉన్నారు. అయితే... సురేష్ బాబు, అల్లు అరవింద్, దిల్ రాజు, ఏషియన్ సునీల్ – ఈ నలుగురు మిగతా నిర్మాతలకు చాలా అందనంత ఎత్తులో ఉన్నారు.సురేష్ బాబు చేతిలో రామానాయుడు స్టూడియో ఉంది. ఫిల్మ్ షూటింగ్స్ అండ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ అందులో చేసుకోవచ్చు. 'మిస్ ఇండియా' సినిమాలో కీర్తి సురేష్ రెస్టారెంట్ పెడతారు కదా... అమెరికాలో! ఆ సెట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో వేశారు. 'టాక్సీవాలా'లో విజయ్ దేవరకొండ గ్యారేజ్ సెట్ కూడా సేమ్ ప్లేస్‌లో వేశారు. ఎన్నో సినిమాల్లో బస్ స్టాప్ సీన్స్ రామానాయుడులో తీశారు. అక్కడ ప్రివ్యూ థియేటర్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ చేసుకోవడానికి అవసరమైన సరంజామా ఉంది. సురేష్ బాబు దగ్గర డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థతో పాటు లీజుకు తీసుకున్న థియేటర్లు ఉన్నాయి.ఏషియన్ సునీల్ విషయానికి వస్తే... మహేష్ బాబు (ఏఎంబీ), అల్లు అర్జున్ (ఏఏఏ) వంటి స్టార్ హీరోల భాగస్వామ్యంతో మల్టీప్లెక్స్‌లు స్టార్ట్ చేశారు. రవితేజతో వనస్థలిపురంలో ఒక మల్టీప్లెక్స్ కడుతున్నారు. మరికొంత మంది హీరోలతో అటువంటి వెంచర్స్ (మల్టీప్లెక్స్)లు ప్లాన్ చేశారు. ఎగ్జిబిషన్ సెక్టార్‌లో ఏషియన్‌కు బలమైన వ్యవస్థ ఉంది. గతంలో తెర వెనుక ఉన్న ఏషియన్ సునీల్, కొన్ని సంవత్సరాలుగా నిర్మాణంలోనూ అడుగు పెట్టారు. నాగచైతన్యతో 'లవ్ స్టోరీ', నాగార్జునతో 'ది ఘోస్ట్' తీశారు. ఇప్పుడు ధనుష్ – నాగార్జునల 'కుబేర' తీస్తున్నారు.మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, అగ్ర నిర్మాత 'దిల్' రాజు గురించి చెప్పాల్సిన అవసరం లేదు... భారీ బడ్జెట్ ఫిల్మ్స్ నుంచి కాన్సెప్ట్ ఓ కంటెంట్ ఓరియెంటెడ్ ఫిల్మ్స్ వరకు అన్నీ చేస్తున్నారు. ఇద్దరికీ డిస్ట్రిబ్యూషన్‌లో బలమైన నెట్వర్క్ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోలెడు థియేటర్లు వాళ్ళ చేతుల్లో ఉన్నాయి.టాలీవుడ్ ఇండస్ట్రీలో 'ఆ నలుగురు' అంటే వినిపించేది వీళ్ళ పేర్లే. గతంలో నట్టి కుమార్ వంటి నిర్మాతలు 'ఆ నలుగురూ' థియేటర్లను తమ గుప్పెట్లో పెట్టుకుని చిన్న సినిమాలకు ఇవ్వడం లేదని ఆరోపణలు చేసిన రోజులు ఉన్నాయి. అయితే చిన్న సినిమాలకు థియేటర్లు ఇచ్చినా ప్రేక్షకులు రావడం లేదని అగ్ర నిర్మాతలు చెబితే సమంజసం అనిపించింది కనుక ఎక్కువ విమర్శలు రాలేదు. నట్టి కుమార్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం కలగలేదు. ఇప్పుడు ఏకంగా పవన్ కళ్యాణ్ సినిమా విడుదలకు అడ్డుపడుతున్నారనే ప్రచారం మొదలైంది. దాంతో ఇప్పుడు ఈ వ్యవహారం వేడెక్కింది.డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో 'దిల్' రాజు, అల్లు అరవింద్, ఏషియన్ సునీల్, సురేష్ బాబు కొన్నేళ్లుగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. వాళ్ళ దగ్గర ఎక్కువ థియేటర్లు ఉన్నాయి. సొంతంగా కట్టుకున్నవి కొన్ని అయితే... లీజుకు తీసుకుని మెయింటైన్ చేస్తున్నవి మరికొన్ని.గతంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉండేది. కానీ, ఇప్పుడు సురేష్ బాబు – ఏషియన్ సునీల్ కలిసి సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. దిల్ రాజు ఒక్కోసారి వీళ్ళతో కలిసి సినిమాలు కొని విడుదల చేస్తారు. మెజారిటీ తమిళ్ డబ్బింగ్ సినిమాలు రిలీజ్ చేసేది వీళ్ళే. అల్లు అరవింద్ కూడా కొన్ని సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. 'కాంతార'ను తెలుగులో విడుదల చేసింది ఆయనే. 'బేబీ', 'పొలిమేర 2' వంటి సినిమాల విడుదల వెనుక ఉన్నది ఆయన గీతా ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూషన్. ప్రొడ్యూస్ చేసినవి కావచ్చు... డిస్ట్రిబ్యూట్ చేసేవి కావచ్చు... తమ తమ సినిమాలు థియేటర్లలోకి వచ్చేటప్పుడు ఒక విధంగా, తమ సినిమాలు లేనప్పుడు మరో విధంగా 'ఆ నలుగురు' వ్యవహరిస్తారని పేరుంది. ఏషియన్ సునీల్ ప్రొడ్యూస్ చేస్తున్న 'కుబేర' జూన్ 20న విడుదలకు సిద్ధమైనా... ఆ సినిమాను పక్కన పెడితే డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో తమకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం కోసం మిగతా మిత్రులతో కలిసి థియేటర్స్ బంద్ వ్యవహారాన్ని ముందుకు తెచ్చారని ఇండస్ట్రీలో గుసగుస. 'ఆ నలుగురు' వీళ్ళేనని ఎవరూ పైకి చెప్పరని, అది అందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్ అని ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇప్పుడు ఏకంగా ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి నుంచి 'పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు విడుదలకు ముందు థియేటర్లు బంద్ చేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి' అంటూ స్టేట్మెంట్ రావడం గమనార్హం. మరి పవన్ క్యాంపు పేర్కొంటున్న 'ఆ నలుగురు' వీళ్లేనా? కాదా? అనేది తెలియాల్సి ఉంది.

## జూన్ 2 నుంచి కొత్త రెవెన్యూ..

హైదరాబాద్, మే 26 (న్యూస్ పల్స్)గతంలో రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో), గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ)లు ఉండేవారు. వీరు భూములకు సంబంధించిన క్షేత్రస్థాయి రికార్డులను నిర్వహించేవారు. అలాగే పలు ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించేవారు. అయితే.. ఆ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ సిబ్బందిని ఇతర శాఖలకు బదలాయించి బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుత ప్రభుత్వం.. గతంలో వీఆర్ఏ, వీఆర్వోలుగా పనిచేసిన అనుభవం ఉన్న వారికి జీపీవోలుగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు దరఖాస్తులు స్వీకరించారుగ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసే నాటికి.. వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేస్తూ ఉండేవారు. రెవెన్యూ వ్యవస్థ రద్దు చేయడంతో వారిని ఇతర శాఖలకు సర్దుబాటు చేశారు.వీరిలో.ఇంటర్ విద్యార్హతతో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారు, డిగ్రీ విద్యార్హతతో నేరుగా జీపీవోల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అధికారులు.. కొందరిని రాత పరీక్షకు అర్హులుగా నిర్ధరించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి జూన్ 2నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో జీపీవోలుగా సేవలు అందించనున్నారు.రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున నియమించాల్సి ఉండగా.. పరీక్షలకు కొందరు మాత్రమే అర్హత సాధించారు. ఇందులో ఎంత మంది ఉత్తీర్ణత సాధిస్తారో వారిని నియమించి.. మిగిలిన వారి కోసం ప్రభుత్వ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలున్నాయి.గ్రామస్థాయిలో అధికారులను నియమిస్తే.. పరిపాలన మెరుగుపడే అవకాశాలు ఉంటాయని భావించిన ప్రభుత్వం.. గ్రామ పాలన అధికారి వ్యవస్థను తెరపైకి తెచ్చింది.జీపీవోలతో గ్రామాల్లో రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూమికి సంబంధించిన పట్టాలు, రికార్డుల నిర్వహణ, భూముల సరిహద్దుల వివాదాల పరిష్కరించేందుకు వీరు ఉన్నతాధికారులకు సహాయపడనున్నారు.భూ ఆక్రమణలతో పాటు అనధికార విక్రయాలపై చర్యలు తీసుకునేందుకు, ప్రభుత్వ భూముల రక్షణకు ఈ అధికారిక వ్యవస్థను పట్టాలు ఎక్కించడానికి రేవంత్ సర్కారు నిర్ణయం తీసుకుంది.జనవరిలోనే దరఖాస్తులు స్వీకరించామని.. రాత పరీక్ష నిర్వహించనున్నామని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# గొప్ప స్ఫూర్తిప్రదాత, ఆదర్శమూర్తి రమాబాయి అంబేడ్కర్



రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ సతీమణి రమాబాయి అంబెడ్కర్. ఈమె ఫిబ్రవరి 7న,1898 లో జన్మించింది. మాత రమాబాయి ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. రమాభాయి బాబా సాహెబ్ ను గుర్తించినంతగా తన స్వంత జాతి ప్రజలు బాబా సాహెబ్ విజయాలకు కారణమైన రామబాయిని గుర్తించలేదనే చెప్పాలి. తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ ని ఒక మేను పర్వతంగా తాను నిలబెట్టింది. డాక్టర్ అంబేద్కర్ గారి ఒకొక్క మెట్టు వెనుక రమాబాయి అమ్మ పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయలున్నాయి. బాబా సాహెబ్ ఇదంతా గుర్తించారు. ఆమెకు గుర్తుగా 1941 ఆయన వ్రాసిన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' పుస్తకాన్ని అంకితమిచ్చారు. అతి తొందరగా "నా "అనుకునే వారిని పోగొట్టుకున్న రమాబాయితో బాబా సాహెబ్ వివాహం 1906 లో బైకుల్లా మార్కెట్ లో జరిగింది అప్పుడు బాబా సాహెబ్ కి పద్నాలుగు ఏళ్ళు, రమాబాయికి తొమ్మిది ఏళ్ళు. అతి చిన్నవయసులోనే వివాహం జరగడం వలన రమాబాయి చదువుకు దూరం అయ్యింది. బాబా సాహేబ్ తనకు చదువు చెప్పించాలని ప్రయత్నం చేయడం జరిగింది,

**-నేడు ఆమె వర్ధంతి**

ఈ ప్రయత్నంలో ఆమె కొద్దిగా వార్త పత్రికల హెడ్ లైన్ లు చదవవలగడం నేర్చుకుంది. తన పెళ్లి తరువాత బాబా సాహెబ్ మెట్రిక్యులేషన్ పాస్ అయ్యారు. డాక్టర్ అంబెడ్కర్ గారికి ఎల్లవేళలా తోడుంటూ ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ జీవనం సాగించడం జరిగింది. ఉన్నత చదువులకు బరోడా రాజు ప్రోద్బలం తో బాబా సాహెబ్ లండన్ వెళ్లడం జరిగింది. ఆ సమయంలో ఇంటి బాధ్యతలు రమాబాయి ఒక్కరే నెరవేర్చుకున్నారు. బాబా సాహెబ్ ఉన్నత చదువులకోసం తాను ఎన్నో బాధలను అనుభవించింది. ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడకలు చేసి అమ్మేవారు ఆ డబ్బులతో ఇల్లు గడిచేలా చూడటమే కాకుండా అందులో కొంత డబ్బు డాక్టర్ అంబెడ్కర్ కి పంపించేవారు. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా హక్కులు అణగారిన వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లేదు. ఈ విషయాలు స్వయంగా డాక్టర్ అంబెడ్కర్ గారు 3 ఫిబ్రవరి 1928 న బహిష్కృత భారత్ పక్ష పత్రికలో తన సంపాదకీయంలో రాశారు. ఒకొక్కరుగా తన బిడ్డలు రాలి పోతున్నా మొక్కవోని ధైర్యం రమాబాయి సొంతం, ఎంతటి బాధనైన తన గుండెల్లోనే దాచుకుని బాబా సాహెబ్ కి ధైర్యాన్నీ నూరిపోసేవారు. 1907 నుండి మొదలయిన బాబా సాహెబ్ చదువు ప్రస్థానం 1953 ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తో ముగిసింది. ఇవి సాధించటానికి వాళ్ళు ఇద్దరూ కారణమే, ఈ ప్రతీ చదువు వెనుక రమాబాయి త్యాగం ఉంది. బాబా సాహెబ్ లండన్ కి వెళ్తున్నపుడు రమాబాయి గర్భవతిగా ఉంది. రమాబాయి అమ్మ యొక్క కుమారుడు 'రమేష్' చనిపోయారు, 'గంగాదర్' చనిపోయారు, ఒక్కగానొక్క ఆడ కూతురు 'ఇందు' చనిపోయారు, చివరివారు బాబా సాహెబ్ కి అత్యంత ఇష్టుడు చిన్నవాడు అయినా 'రాజ్ రతన్' కూడా చనిపోయాడు, యశ్వంత్ అంబేద్కర్ ఒక్కరే మిగిలాడు. బాబా సాహెబ్ జీవితం అంటే పోరాటం ఆ పోరాటంలో తనతో పాటు రమాబాయి అమ్మకూడా తన వంతు పనిచేసింది. రమాబాయికి చదువు విషయంలో బాబా సాహెబ్ ని చూసి గర్వపడేది. అసమాన ఆయన ప్రతిభను చూసి నివ్వెర పోయేది. సమానత్వం కోసం ఆయన పడుతున్న తపనకు చలించిపోయేది. ఇదంతా చేస్తూ ఆయన ఆరోగ్యనీ కాపాడుకోలేక పోతున్నారు అంటూ అనుక్షణం తపన పడేది. రమాబాయి అమ్మ అంటే త్యాగనీ, రమాబాయి అమ్మ అంటే ఒక పోరాటం, చివరకు 1935 మే 27న ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మరణించిన తర్వాత అంబేద్కర్ కన్నీరుమున్నీరుగా విలపించారు. చివరకు సన్యాసం తీసుకోవాలని భావించారు. ఎంతోమంది మిత్రులు నచ్చచెప్పి అంబేద్కర్‌ని మామూలు మనిషిగా మార్చారు. ఈవిధంగా కటికదారిద్ర్యంలో జీవితం కొనసాగించిన రమాబాయి ఏ రకమైన ప్రలోభాలనూ తన దరిదాపుల్లోకి రానివ్వలేదు. తన భర్త బారిష్టరైనా ఆమె పిడకలు వేసి సంసారాన్ని నడిపించారు. ఆమె ఇవన్నీ చూస్తూ కేవలం తన బాధ్యతలను నెరవేరుస్తున్నానని అనుకున్నాను. కాని తనకు తెలియకుండానే ఆత్మగౌరవంతో, మానసిక నిబ్బరంతో జీవించారు. ప్రపంచమేధావి అయిన అంబేద్కర్ జీవన గమనంలో రహదారిగా మారారు. ఇలాంటి ధన్యజీవి రమాబాయి అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం.

# మహానాడులో టీడీపీ బిగ్ స్కెచ్...

కడప, మే 26,కడపజిల్లాలో ఫ్యాన్ ముక్కలవుతోందా? వైయస్సార్ కుటుంబ హవా తగ్గుతోందా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కడప అంటే ముందుగా గుర్తొచ్చేది వైయస్సార్. రాజకీయంగా మిగతా ప్రాంతాల్లో ఎలా ఉన్నా.. కడప జిల్లా అనేసరికి వైయస్ కుటుంబ అభిమానులు ఎక్కువగా ఉండేవారు. అందుకే అక్కడ రాజశేఖర్ రెడ్డి ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ హవా నడిచింది. తరువాత జగన్ నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షిఫ్ట్ అయింది. కానీ మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. అప్పటివరకు బలంగా కనిపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమేపి బలహీనపడడం ప్రారంభించింది. ఇప్పుడు ప్రత్యర్థులు సవాల్ విసిరుతుండడంతో కనీసం సమాధానం చెప్పేవారు కూడా కడపలో కరువవుతున్నారు.అధికారంతో సంబంధం లేకుండానే కడప జిల్లాలో వైయస్సార్ కుటుంబ హవా నడిచేది. కాంగ్రెస్ పార్టీని విభేదించి కడప పార్లమెంటు స్థానానికి పోటీ చేశారు జగన్మోహన్ రెడ్డి. దాదాపు ఐదున్నర లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తిరుగులేని విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో జిల్లాలో క్లీన్ స్వీప్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. కూటమి ప్రభంజనం సృష్టించింది. పది అసెంబ్లీ స్థానాలకు గాను ఏడింట విజయం సాధించింది. అయితే ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అక్కడ కష్టాలు ప్రారంభమయ్యాయి. అక్కడ ఇక్కడ అన్న తేడా లేకుండా అన్ని నియోజకవర్గాల్లో టిడిపి కూటమి పట్టు బిగించడం ప్రారంభించింది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మౌనం దాల్చుతున్నారు. మరికొందరైతే పార్టీకి గుడ్ బై చెబుతున్నారు.అధికారంలో ఉన్నన్నాళ్లు విభేదాలు కనిపించలేదు కానీ.. ఎప్పుడైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఎదురైందో.. అప్పటినుంచి అన్ని నియోజకవర్గాల్లో విభేదాలు బయటపడ్డాయి. సహజంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఇక్కడ బలంగా ఉంది. కానీ ఆ పార్టీ ద్వారా పదవులు దక్కించుకున్న వారు మాత్రం గుడ్ బై చెబుతున్నారు. దీంతో పార్టీ శ్రేణులను సమన్వయం చేసేవారు కరువవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవులకు ఇటీవల రాజీనామా చేశారు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం. కేవలం పార్టీలో తలెత్తిన విభేదాలతోనే దూరమయ్యారు. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ చంద్ర సైతం పార్టీకి రాజీనామా చేశారు. కడపలో ఒకేసారి ఎనిమిది మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. ఉమ్మడి జిల్లాలో పది నియోజకవర్గాల్లో కూడా అదే పరిస్థితి ఉంది. ఈనెల 27 నుంచి కడపలో మహానాడు జరగనుంది. ఈ వేదికపై కడప ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ టిడిపిలో చేరే పరిస్థితి కనిపిస్తోంది. దాదాపు అన్నిచోట్ల నేతలతో రాయబారాలు నడుస్తున్నాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ పడటం ఖాయం. అయితే మహానాడు దృష్ట్యా చాలామంది పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనతో ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి సమాచారం ఉంది. కానీ ఎటువంటి చర్యలకు దిగకపోవడం విశేషం.

# పల్నాడులో ప్రతీకారాలు..

గుంటూరు, మే26 పల్నాడు జిల్లా.. సున్నితమైన ప్రాంతం. అందులోనూ మాచర్ల నియోజకవర్గం అత్యంత సున్నితమైనది. ఇక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టం. ఫ్యాక్షన్ గొడవలు నిత్యం జరుగుతాయి. తాజాగా ఆధిపత్య పోరు కారణంగా.. ఇద్దరు టీడీపీ నాయకులను దారుణంగా చంపేశారు. పల్నాడు ప్రాంతం మరోసారి ఉలిక్కిపడింది. వెల్దుర్తి మండలంలో ఆధిపత్య పోరు ఇద్దర్ని బలి తీసుకుంది. బోదిలవీడులో జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు అనే అన్నదమ్ములిద్దరిని కారుతో ఢీకొట్టి హతమార్చారు. అత్యంత సమస్యాత్మక గ్రామం గుండ్లపాడుపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతోనే హత్యలు జరిగాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు హత్యలు ముందస్తు వ్యూహంలో భాగంగానే జరిగినట్టు తెలుస్తోంది.గుండ్లపాడు గ్రామానికి చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు.. తెలంగాణలోని నక్కలగూడెంకు ఓ శుభకార్యానికి వెళ్లారు. మొత్తం నాలుగు ద్విచక్ర వాహనాలపై 8 మంది వెళ్లారు. కార్యక్రమం ముగించుకుని అందరూ గుండ్లపాడుకు బయలుదేరారు. అయితే.. మాచర్ల నుంచి గ్రామానికి వెళ్లే క్రమంలో రెండు బైక్‌లు కొంత ముందుగా వెళ్లాయి. ఆ తర్వాత జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు బయలుదేరారు. వీరి వెనకాల జవిశెట్టి వెంకటేశ్వర్లు అల్లుడు, మరొకరు వస్తున్నారు.వీరందరికంటే ముందు గుండ్లపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌పై వెళుతూ.. వీరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు హంతకులకు తెలియజేశారు. ఈ సమాచారం ఆధారంగా.. తొలుత రెండు ద్విచక్ర వాహనాలు వెళ్లిన తర్వాత.. మూడో బైక్‌పై వస్తున్న అన్నదమ్ములిద్దరిని కారుతో గుద్ది చంపేశారు. కోటేశ్వరరావు కొనఊపిరితో ఉన్నాడని గుర్తించి.. రాయితోమోది చంపేశారు. వెనుకగా వస్తున్న వారిని చూసి హంతకులు పరారయ్యారు. హంతకులకు సమాచారం ఇచ్చిన వ్యక్తి కూడా తన వాహనాన్ని అక్కడే పడేసి పారిపోయినట్లు ప్రచారం జరుగుతోంది.గుండ్లపాడు.. సున్నితమైన గ్రామం. ఇక్కడ గొడవలు జరగకుండా పోలీసులు అనేక చర్యలు చేపట్టారు. స్వయంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పల్లె నిద్ర చేశారు. ప్రశాంత వాతావరణంలో జీవించాలని హితబోధ చేశారు. అయినా ఫలితం లేదు. వర్గపోరు ఆగలేదు. టీడీపీ కార్యకర్త చంద్రయ్య హత్య జరిగిన నాటి నుంచి గ్రామంలో పోలీసుల పికెట్ కొనసాగుతోంది. అయినా గొడవలు జరుగుతూనే ఉన్నాయి.ఈ గ్రామంలో ఏప్రిల్‌లో ఫ్లెక్సీ వివాదం రాజుకుంది. అప్పటినుంచీ శాంతిభద్రతలు అదుపులో లేవనే టాక్ వినిపిస్తోంది. వర్గపోరు నివురుగప్పిన నిప్పులా ఉంది. పోలీసులు ముందే ఈ విషయాన్ని గ్రహిస్తే.. ప్రాణాలు పోయేవి కావని అంటున్నారు. ఈ హత్యలపై స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. టీడీపీలోనే ఉంటూ కొందరు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందుకే వారిని దూరం పెట్టానని, వీరికి పిన్నెల్లి సోదరులు వత్తాసు పలకడంతో జంట హత్యలు చేసినట్లుగా ఆయన ఆరోపించారు.

# టీం3 డీం3 తో విజయసాయిరెడ్డి...

## వైరల్ గా మారిన వీడియో

విజయవాడ, మే 26 రాష్ట్రంలో లిక్కర్ స్కామ్ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు జరుగుతోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని అధికారులు ప్రశ్నించారు. వారిలో విజయసాయి రెడ్డి కూడా ఉన్నారు. అయితే.. ఆయన విచారణకు హాజరయ్యే ముందు టీడీపీ కీలక నేతతో భేటీ అయ్యారనే వార్త ఇప్పుడు సంచలనంగా మారింది.లిక్కర్ స్కామ్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందం దూకుడుగా వెళ్తోంది. ఇప్పటికే గత ప్రభుత్వంలో కీలక వ్యవహరించిన నాయకులు, అధికారులను ప్రశ్నించింది. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సహా మరికొందరిని అరెస్టు చేసింది. అంతకుముందు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. తాజాగా విజయసాయికి సంబంధించి సంచలన విషయం టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది.లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు హాజరు కాబోయే ముందు రోజు సాయంత్రం.. విజయసాయి రెడ్డి తెలుగుదేశం పార్టీ కీలక నేత టీడీ జనార్ధన్‌ను కలిసినట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. టీడీ జనార్ధన్, విజయసాయి రెడ్డి ఒకరి వెంట ఒకరు.. ఒక ఇంట్లోకి వెళ్లడం, ఆ తర్వాత ఎవరికి వారుగా బయటకు వచ్చి వేర్వేరు కార్లలో వెళ్లడానికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డికి టీడీపీనేతలతో సంబంధం ఉన్న వీడియోను వైసీపీ నేతలు బయటపెట్టారు. ఇటీవల వైఎస్ జగన్ కూడా విజయసాయిరెడ్డి చంద్రబాబుతో విజయసాయిరెడ్డి లాలూచీ పడ్డారని ఆరోపించిన నేపథ్యంలో ఈ వీడియో ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయిరెడ్డికి టీడీపీ నేతలు టచ్ లో ఉన్నారని తెలియజేసేందుకు ఈ వీడియోను వైసీపీ నేతలు విడుదల చేసినట్లు కనపడుతుంది. తెలుగుదేశం పార్టీతో కుమ్మక్కై విజయసాయిరెడ్డి తన పదవులకు రాజీనామా చేశారన్న దానికి కూడా ఈ వీడియో ఒక ఉదాహరణ అని వైసీపీ నేతలు చెబుతున్నారు. విజయసాయిరెడ్డిని లోబర్చుకున్న టీడీపీ నేతలు ఆయనను కలసి జగన్ పై కావాలని మద్యం స్కాం కు సంబధించి ఆరోపణలు చేశారని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే ఏడుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ చేసిన పోలీసులు ఈ కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్ రెడ్డితో పాటు అవినాష్ రెడ్డి తో పాటు జగన్ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఇందులో మిథున్ రెడ్డికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. అసలు ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి పేరును బయటపెట్టింది విజయసాయిరెడ్డి. ఆయన ఆ పేరు బయటపెట్టిన తర్వాత మాత్రమే కేసులో మరింత వేగం పెరిగింది. రాజ్ కేసిరెడ్డితో పాటుగా తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. . అయితే విజయసాయిరెడ్డిని కూడా సిట్ అధికారులు విచారణకు పిలిచిన సమయంలో తెలుగుదేశం పార్టీ కి చెందిన కీలక నేత, చంద్రబాబు నాయుడుకు అత్యంత ఆప్తుడు అయిన తొండెపు దశరథ జనార్ధన్ విజయసాయిరెడ్డితో సమావేశమవ్వడం ఈ వీడియోలో కనిపిస్తుంది. వైర్ పత్రిక కథనం కూడా ఈ విషయాన్ని ప్రచురించింది. దీంతో మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి టీడీపీ డైరెక్షన్ లోనే పనిచేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమంటూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో పెద్దయెత్తున పోస్టింగ్ లు పెడుతున్నారు. కావాలని జగన్ తో పాటు ఆయన కోటరీగా చెప్పుకునే వారిని ఇబ్బంది పెట్టేందుకు విజయసాయిరెడ్డి టీడీపీ చేతిలో పావుగా మారారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సిట్ విచారణకు హాజరయ్యే ఒకరోజు ముందు టీడీపీ నేత తొండెపు దశరథ జనార్ధన్ తో విజయసాయిరెడ్డి మాట్లాడటం, తర్వాత ఆయన బయటకు వచ్చి రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు చెప్పడంతో పాటు కోటరీ గురించి కూడా ప్రస్తావించడం వంటి అంశాలను కలగలిపి ఈ అంశాన్ని హైలెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మార్చి 11 సాయంత్రం 5:49 గంటలకు విజయసాయి రెడ్డి.. తాడేపల్లిలోని పార్క్ విల్లేలో.. విల్లా నెం. 27లోకి వెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ విల్లా ప్రముఖ నిర్మాత ఆది శేషగిరిరావుదని సమాచారం. విజయసాయి రెడ్డి లోపలికి వెళ్లిన కొద్ది సేపటికి.. టీడీ జనార్ధన్ అదే విల్లాలోకి వెళ్లారు. సుమారు 45 నిమిషాల పాటు వారిద్దరూ ఆ ఇంట్లోనే భేటీ అయినట్టు ప్రచారం జరుగుతోంది. సాయంత్రం 6:50 గంటలకు విజయసాయి రెడ్డి బయటకు రాగా.. ఆ వెంటనే జనార్ధన్ కూడా విల్లా నుంచి వెళ్లిపోయారు. దీనికి సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ అంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి.లిక్కర్ స్కామ్ కేసు విచారణకు హాజరు కావడానికి కొన్ని గంటలు ముందు ఈ భేటీ జరగడం పలు అనుమానాలకు దారితీస్తోందని.. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలు తరువాత.. విజయసాయి రెడ్డి సీఐడీ విచారణకు హాజరైనట్టు తెలుస్తోంది. విజయసాయిరెడ్డి నుంచి జగన్ మీడియా సమావేశంలో విమర్శలు చేసిన తర్వాత ఎటువంటి రెస్పాన్స్ రాలేదు. దీంతో పాటు త్వరలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరి పదవులు పొందుతారన్న ప్రచారం కూడా సోషల్ మీడియాలో జరుగుతుంది. మొత్తం మీద జగన్ చేసిన ఆరోపణలకు అద్దం పడుతూ సాయిరెడ్డితో తొండెపు దశర్ధన్ కలిసిన వీడియో బయటకు రావడం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతుంది.విచారణ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.

# 42 మంది మహిళలు ఎక్కడ...

విశాఖపట్టణం, మే 26 విశాఖలో మహిళల మిస్సింగ్ కేసులు ఊహించని విధంగా పెరుగుతున్నాయి. కేవలం 4 నెలల్లో 175 మంది మాయమయ్యారు. ఇప్పటి వరకు 133 మంది ఆచూకీ మాత్రమే లభ్యమైంది. 42 మంది మహిళల అదృశ్యం ఇంకా మిస్టరీగానే మిగిలిపోయింది. ప్రేమ, వివాహేతర సంబంధాలు, కుటుంబ కలహాలే మిస్సింగ్‌లకు కారణమని తెలుస్తోంది.విశాఖలో వరుసగా మహిళల అదృశ్య ఘటనలు కలవరం రేపుతున్నాయి. దాదాపుగా ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట మహిళలు మాయమవుతూనే ఉన్నారు. బాలికల నుంచి వివాహితుల వరకు చాలామంది కనిపించకుండా పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు.. తిరిగి ఇంటికి చేరకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వీరి కోసం కుటుంబ సభ్యులు.. బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో.. చివరకు పోలీసులను ఆశ్రయిస్తున్నారు.ఇటీవల విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మిస్సింగ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. గత ఐదేళ్లలో ఎప్పుడూ లేని విధంగా.. కేవలం నాలుగు నెలల్లోనే 175 మంది మహిళలు అదృశ్యమైనట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. మహిళల అదృశ్యానికి ప్రధానంగా ప్రేమ వ్యవహారాలు, వివాహేతర సంబంధాలే కారణమని పోలీసుల దర్యాప్తులో వెల్లడవుతోంది. కనిపించకుండా పోయిన యువతుల్లో ఎక్కువ మంది.. ప్రేమించుకోవడం, ప్రేమికుడిని దక్కించుకోవడం కోసమే ఇంటి నుంచి వెళ్లిపోతున్నట్లు సమాచారం.మధ్య వయస్కులైన మహిళలు కూడా.. వివాహేతర సంబంధాల కారణంగా కుటుంబాన్ని వదిలి వెళుతున్నారు. మిస్సింగ్ కేసుల్లో సుమారు 75 శాతం వరకు ఈ రెండు కారణాలే ఉన్నాయని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. గత ఐదేళ్లలో ప్రతి ఏటా 50 నుంచి 186 కేసులు వరకు మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది నాలుగు నెలల్లోనే 175 కేసులు నమోదవడం.. పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందిజనవరి నెలలో 37, ఫిబ్రవరిలో 49, మార్చిలో 43, ఏప్రిల్‌లో 46 మంది అదృశ్యమయ్యారు. వీరిలో 133 మంది ఆచూకీని పోలీసులు గుర్తించారు. వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంకా 42 మందిఆచూకీలభ్యం కాలేదు. వారి కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.మిస్సింగ్ కేసులపరిష్కారంకోసంపోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారుమిస్సింగ్ అయిన మహిళలు, బాలికలను పట్టుకోవడం పోలీసులకు సవాలుగా మారుతోంది. కొంతమంది ఆచూకీ తెలుసుకున్నప్పటికీ.. మేజర్లు, చట్టాలు, హక్కులు పేరుతో చుక్కలు చూపించిన సంఘటనలు ఉన్నాయి. ఇటువంటి కేసుల్లో అదృశ్యమైన వారి ఆచూకీని పోలీసులు గుర్తించడం మినహా.. వారిని కుటుంబ సభ్యులకు అప్పగించడం పెద్ద సమస్యగా మారుతోంది. దీంతో కేసులు త్వరగా పరిష్కారం కావడం లేదు.

# ఏపీలో ఫేస్ పే టెక్నాలజీ...

విజయవాడ, మే 26 వేగంగా సేవలు అందించడానికి బ్యాంకులు ఎన్నో వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. అయినా క్షేత్రస్థాయిలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సరికొత్త ఆలోచన చేసింది. ఫేస్ పే యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది.టెక్నాలజీ ఇంత పెరుగుతున్నా.. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. డబ్బులు తీసుకోవడానికి బ్యాంకుల్లో గంటల తరబడి నిలబడుతున్నారు. అప్పుడప్పుడు ప్రభుత్వ పథకాల నిధులు విడుదలైన సమయంలో రద్దీ విపరీతమైన ఉంటోంది. ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ఏపీ గ్రామీణ బ్యాంకు.. కీలక నిర్ణయం తీసుకుంది. ఫేస్ పే పేరుతో.. ఓ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఖాతాదారులు రెండు నిమిషాల్లోపే బ్యాంకు నుంచి డబ్బు తీసుకెళ్లవచ్చని అధికారులు చెబుతున్నారు.సాధారణంగా ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లి విత్ డ్రా ఫామ్ నింపి, కౌంటరులో ఇచ్చాక డబ్బులు తీసుకునేందుకు సమయం పడుతోంది. చదువురాని వారైతే.. మరొకరితో ఫామ్ నింపించుకోవాల్సి వస్తోంది. అప్పుడప్పుడు రాసే వారు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను నివారించేందుకు ఫేస్ పే యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉన్నవారు.. ఈ యంత్రం వద్ద నిల్చుంటే అందులోని కెమెరా ఆన్ అవుతుంది. అకౌంట్ నంబరు ఎంటర్ చేయాల్సిన పని లేదు. యంత్రం ఖాతాదారు ముఖాన్ని గుర్తించి వారి ఖాతాలో ఎంత సొమ్ము ఉందో చెబుతుంది. ఎంత కావాలో నమోదు చేయగానే.. వారి పేరుతో వోచర్ వస్తుంది. దీన్ని సరిచూశాక ఓకే అనే బటన్ నొక్కితే.. యంత్రం నుంచి ప్రింట్ వస్తుంది. దానిపై సంతకం లేదా వేలిముద్ర వేసి కౌంటర్‌లో ఇస్తే నగదు ఇస్తారు. ఫేస్ పే యంత్రాలను ప్రయోగాత్మకంగా ప్రస్తుతం పది శాఖల్లో ఏర్పాటు చేశామని.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఖాతాదారుల ఫొటో డేటా ఆధారంగా ఇవి పని చేసేలా సాంకేతిక బృందం రూపొందించిందని వివరించారు.

# మహానాడులో రాయలసీమ రుచులు

కడప, మే 26, డపలో మహానాడు ప్రారంభం అవుతుంది. మొత్తం మూడు రోజుల పాటు జరిగే మహానాడుకు కోం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపటి నుంచి మహానాడులో పాల్గొనేందుకు కడప కు కార్యకర్తలు రావడం ప్రారంభమవుతుంది. దీంతో మహానాడు ప్రాంగణం వద్ద, కడప జిల్లాలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐదారుగురు ఎస్పీ స్థాయి అధికారులు మహానాడు పర్యవేక్షణ బాధ్యతను తీసుకున్నారు. మహానాడు మూడు రోజుల పాటు అంటే ఈ నెల 27వ తేదీన ప్రారంభమై29వ తేదీన ముగియనుంది. మూడు రోజుల పాటు కడప నుంచే పరిపాలన జరుగుతుంది. ముఖ్యమంత్రి నుంచి మంత్రివర్గం దాదాపు అక్కడే ఉండటంతో అక్కడి నుంచే పాలన అందించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే పార్టీ నేతలు చేశారు. ఇక మహానాడు అంటే అందరికీ గుర్తుకు వచ్చేది భోజనాలు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమం అంటే భోజనం విషయంలో రాజీ ఉండదు. తృప్తిగా కార్యకర్తలకు భోజనాలు పెట్టే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. అత్యంత పకడ్బందీగా భోజన ఏర్పాట్లు చేయడంలో మంచి అనుభవం ఉన్న పార్టీ కూడా అది. రాష్ట్రంలోని అన్ని రకాల రుచులను ఎక్కడ పెట్టినా వండి వడ్డించడం మహానాడులో ప్రతి ఏడాది జరిగేదే. అదే సమయంలో ఎక్కడ మహానాడు జరిగితే అక్కడ ఫేమస్ అయిన వంటకాలు మిగిలిన ప్రాంతాల నుంచి వచ్చిన వారికి అందించడం కూడా ఒక్క టీడీపీలోనే సాధ్యమవుతుంది. భోజన ఏర్పాట్లు కూడా పకడ్బందీగా చేస్తారు. కార్యకర్తలు, నేతలు, మంత్రులు, అధికారులు, పోలీసులు ఇలా విడివిడిగా వారికి కౌంటర్లతో పాటు వివిద ప్రదేశాల్లో ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు కడప జిల్లాలో జరిగే మహానాడులోనూ అదరిపోయే వంటకాలు సిద్ధం చేస్తున్నారు. దాదాపు ఇరవై రెండు రకాల వంటకాలు సిద్ధమవుతున్నాయి. కడపలో ప్రసిద్ధి చెందిన వంటకాలతో పాటు ఇరవై రెండు రకాల మెనూను సిద్ధం చేసినట్లు తెలిసింది. రోజులకు వేలాది మందికి టిఫిన్లతో పాటు స్నాక్స్ రెండు పూట భోజన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. మూడు రకాల చెట్నీలు కారంపొడి మామూలే. కాఫీ, టీలు మామూలే. వచ్చిన కార్యకర్త నుంచి నేతలు, మంత్రులు వరకూ ఇక్కడే భోజనాలు చేయనుండటంతో వారికోసం ప్రత్యేకంగా తయారు చేయడానికి ఇప్పటికే వంట తయారు చేసేవాళ్లు కడపకు చేరుకున్నారు. వారికి ప్రత్యేకంగా రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో అక్కడే వంటకాలు ప్రారంభించనున్నారు. కూరగాయలు తరగడం దగ్గర నుంచి వంటలు సిద్ధమయ్యే వరకూ ఆ రెండు ఎకరాల్లోనే చేయాలని, వెజ్, నాన్ వెజ్ లకు ప్రత్యేకంగా నిపుణులైన వారిని రప్పించారు. కడపలో మహానాడులో బ్రేక్ ఫాస్ట్ కింద కడప ఎర్ర కారం దోసెలతో పాటు ఇడ్లీ, వడ, పొంగల్, పూరిలను సిద్ధం చేయనున్నారు. అలాగే భోజనాల్లోకి వెజిటేరియట్ లో గుత్తివంకాయ కూరతో పాటు దొండకాయ ఫ్రై, పప్పు, సాంబారు, రసం, గడ్డ పెరుగుతో వడ్డించనున్నారు. ఇక నాన్ వెజ్ లో మటన్ కర్రీ, రొయ్యల వేపుడు, చికెన్ వేపుడు, చేపల పులుసు వంటివి సిద్ధం చేస్తున్నారు. అయితే అన్నిజిల్లాలకుచెందిన వారు వస్తుండటంతో రాయలసీమ రుచులతో పాటు కోనసీమా, కోస్తాంధ్రకు సంబంధించిన ప్రత్యేక వంటకాలు కూడా సిద్ధం చేశారు. దీంతో పాటు తూర్పు గోదావరి జిల్లా నుంచి కాకినాడ కాజా, పూతరేకులు, కాళహస్తి పాలకోవా, బాదూషా, మాడగుల హల్వా వంటివి కూడా తెప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని ప్రాంతాల పిండి వంటకాలతో పాటు అన్ని ప్రాంతాలకు చెందిన రుచులను మహానాడులో అందించనున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల,తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు అభిషేక సేవలో దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. సోమవారం నాడు శ్రీవారి దర్శనార్థం తిరుమల విచ్చేసిన గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి టి.సి.డి.శేఖర్ రావు, కర్ణాటక లోకాయుక్త జస్టిస్ బి.ఎస్.పాటిల్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, సినీనటి సురేఖవాణి, మండలి బుద్ధప్రసాద్, ప్రభుత్వ విప్ వెంకట్రావు, గోల్డ్ మాన్ విజయ్ కుమార్, మల్లికార్జున అప్పు స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు**

**-స్థానిక యువత నైపుణ్యం పెంపోందించి పరిశ్రమల స్థాపనకు కృషి**

**-గ్రామీణ ప్రోటో టైపింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

మంథని, మే 26, ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని పట్టణంలో బస్ డిపో సమీపంలో డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ టీ వర్క్స్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సాంకేతికత పరంగా వారికి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైపింగ్ ఉ ఇన్నోవేషన్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు.మంథని పట్టణంలో టీ వర్క్స్ బృందం నుంచి 3 శిక్షకులను నియమిస్తామని, భావితరాలకు విజ్ఞాన నిలయం గా మంథని ప్రాంతం నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.మన జిల్లా పరిధిలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రోటో టైపింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ను పరిశీలించేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా వీటిని వినియోగించుకోవాలని అన్నారు.రైతులకు ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి వారికి వచ్చే వివిధ ఆలోచనలు కూడా కార్యరూపం దాల్చేందుకు సహకారం అందిస్తామని అన్నారు. ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ కు దాదాపు 250 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతమైన మంథనిలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ తీసుకొని వచ్చామని, భవిష్యత్తులో ఇక్కడ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని చూపించి అనేక కంపెనీలను తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రోజు వారి జీవనంలో మనకు ఉన్న అనేక సమస్యలను సాంకేతికతను వినియోగించి చిన్న చిన్న మార్పులు చేస్తే పరిష్కారం అవుతాయని మనకు ఆలోచన వస్తుందని, అటువంటి ఆలోచనలను వాస్తవ రూపంలో దాల్చేందుకు సహకారం అందించే దిశగా టీ వర్క్స్, డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ బృందం ఆధ్వర్యంలో ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు వచ్చే నూతన ఆలోచనలను ఇక్కడ ఉన్న ప్రోటో టైపింగ్ యంత్రాల , మెషిన్స్ ద్వారా తయారీకి ప్రయత్నిస్తామని అన్నారు. రోజువారి సమస్యల పరిష్కారం ఆలోచనలు ముందుగా చిన్న స్థాయిలో తయారుచేసి సరిగ్గా పని చేసినట్లయితే పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కూడా సహకారం అందుతుందని అన్నారు.డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ కు వయసుతో సంబంధం లేకుండా వినూత్న ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చి వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సంచాలకులు జోగేందర్, ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్‌కు దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




నల్లగొండ విద్యా విభాగం (రామగిరి), మే 26 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు నల్లగొండ జిల్లా దేవరకొండలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కృషి చేస్తున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోటయ్య, సీనియర్ అధ్యాపకుడు లింగారెడ్డి తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రైవేట్ డిగ్రీ కళాశాలకు దీటుగా విద్యాబోధన సాగిస్తున్నట్లు చెప్పారు. 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని పేర్కొంటూ సోమవారం దేవరకొండ, కొండమల్లేపల్లి, గుడిపల్లి మండలాల్లో బ్యానర్స్ కడుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలకు న్యాక్ గుర్తింపు ఉన్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధిస్తూ తమ విద్యార్థులు తెలంగాణలోని వివిధ యూనివర్సిటీల్లో సీట్లు సాధిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఐసెట్ లో సైతం ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ చూపుతున్నారని, ఇది తమ అధ్యాపకుల బోధనకు నిదర్శనం అన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులంతా ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ద్వారా అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌తో పాటు క్రీడలు ఇతర యాక్టివిటీస్ తమ కళాశాల ప్రత్యేకతలుగా వారు పేర్కొన్నారు.

## సీఎం ఇలాఖాలో తాగునీటి గోస.నాలుగు రోజులుగా ఇబ్బంది పడుతున్న పాత కొడంగల్ వాసులు

కొడంగల్, మే 26: సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. కొడంగల్ మున్సిపల్ సమీపంలోని పాత కొడంగల్‌లో నాలుగు రోజులుగా తాగునీరు రాకపోవడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ తమకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. నాలుగు రోజులుగా నీళ్లు రాకపోవడంతో పొలాల్లోకి వెళ్లి బోరుబావుల వద్ద నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని చెప్పారు.నాలుగు రోజులుగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పటికీ పట్టించుకునే నాథుడే కరవయ్యాడని పాత కొడంగల్‌వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. నీటి కోసం బోరుబావుల దగ్గరకు వెళ్తే.. పొలానికి నీళ్లు సరిపోవడం లేదని రైతులు చెబుతున్నారని అంటున్నారు. ఇలా తాగునీరు రానప్పుడు అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపడితే బాగుంటుందని సూచించారు. ఒకటి రెండు రోజులు తాగునీరు రావడం లేదంటే సర్దుకోవచ్చు కానీ.. నాలుగు రోజులుగా నీళ్లు రాకపోతే ఎక్కడికి పోవాలని ప్రశ్నిస్తున్నారు. సీఎం ఇలాఖాలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లు నీటి ఇబ్బంది అంటే ఏంటో తెలియలేదని.. ఇప్పటి పరిస్థితిని చూస్తుంటే మళ్లీ పాతరోజులు గుర్తుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి గోస తీర్చాలని వేడుకుంటున్నారు.



# దయ్యాలు ఎవరో, బయట దయ్యాలు ఎవరో

**కేసీఆర్ కుటుంబం వెల్లడించాలి**

**సిఎల్పీ మీడియా పాయింట్ లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

హైదరాబాద్ మే 26, (న్యూస్ పల్స్)పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని నియంతృత్వ అహంకారతో పరిపాలన చేశారు. కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామా తో తెలంగాణ ప్రజలను డైవర్ట్ పాలిటిక్స్ నడిపిస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విమర్శించారు. కవిత లేఖకు సమాధానాలు చెప్పాలి. తన కన్న కూతురికే టైం ఇవ్వలేదు, పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడ్డవాళ్లను కూడా బయటకు పంపిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. ఇంటి దయ్యాలు ఎవరో, బయట దయ్యాలు ఎవరో కోవర్టుల గురించి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో లేడు. ప్రతిపక్షంలో ప్రజలు కూర్చోబెడితే కూడా ప్రజల తరఫున అందుబాటులో లేదు ఈ కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు అవసరంలేదు. మూడు నెలల్లో, గవర్నమెంట్ పడిపోతుందన్న కెసిఆర్ కుటుంబమే పడిపోతుంది. రేవంత్ రెడ్డి సర్కార్ ను కవచం లా కాపాడుకునేందుకు ఎమ్మెల్యేలం సిద్ధంగా ఉన్నామని అన్నారు.మాకు ప్రజలు అండగా ఉన్నారు. కవిత లేఖ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు అని కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నాడు. కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కవిత చెప్పాలి. సీఎం నిత్యం ప్రజల కోసం పని చేస్తున్నందుకు రాజీనామా చేయాలా..? బీఆర్ఎస్ ా పార్టీ నుంచి ఎంత మందిని మెడ పట్టి గెంటారో తెలియదా..? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కి అభ్యర్థులు లేరు. మీరు చేసిన అప్పులకు నెలకి 6,500 కోట్లు వడ్డీ కడుతున్నాంమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాజినామ ఎందుకు చేయాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించినందుకు రాజినామా చేయాలా. 500కే సిలిండర్ ఇచ్చినందుకు రాజీనామా చేయాలా. రేషన్ కార్డులు సన్నబియ్యం ఇచ్చినందుకు రాజీనామా చేయాలా రైతన్నలకు రుణమాఫీ చేసినందుకు రాజీనామా చేయాలా. తెలంగాణలో ఉన్న యువకులకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి ఇవ్వబోతున్నందుకు రాజీనామా చేయాలా. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు వింటుంటేనే మీ ఇంట్లో నిద్ర కూడా పట్టడం లేదు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భరించిన రోజున ఉన్న ఆల నరేందర్, విజయశాంతి, రవీంద్ర నాయక్, విజయ రామారావు అలాంటి ఎందరునో నాయకులను బయటకు పంపిన చరిత్ర మీది. ఈటల రాజేందర్, రాజయ్యను బయటికి పంపింది నిజం కాదా. అధికారంలో వచ్చిన తర్వాత 70 రోజులు క్యాబినెట్ లేకుండా పరిపాలన చేసింది మీ అయ్యా కాదా. సిగ్గు శరం లేకుండా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతారు. ప్రజలలో పార్టీ బతుకుంది అని చెప్పుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మీలాంటి అహంకారం పాలన తెలంగాణ ప్రజలకు అవసరం లేదని అన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి : గురజా రామచంద్రం

మునుగోడు, మే 26 : ఎన్నికల ముందు ఇచ్చినా హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం అన్నారు. ఈ నెల 29న మునుగోడు మండలం సింగారం గ్రామంలో జరిగే సీపీఐ మండల 15వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కొంపెల్లి గ్రామంలో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్ట జీవులకు అండగా ఎర్రజెండా ఉంటుందన్నారు. ప్రభుత్వాలు మారిన పేదవాడి బతుకు మారలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను గ్రామాల వారీగా అధికారులు వివక్ష చూపకుండా అర్హులకే అందేలా కృషి చేయాలన్నారు. మహాసభలో



మండలానికి సంబంధించిన సమస్యలపై పార్టీ నిర్ణయాలు తీసుకుని అమలు చేసే విధంగా ఈ మహాసభ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలుగూరి నరసింహ, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాలు, మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునుతల రమేశ్, కొంపెల్లి గ్రామ శాఖ కార్యదర్శి వంకంటి వెంకటేశ్వరరావు, ముగుదాల యాదయ్య, సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు డోకూరు మల్లారెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివయ్య పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి : గడ్డం వెంకట్‌రెడ్డి



నల్లగొండ, మే 26 : వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, గత 3 సీజన్‌లుగా పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా డబ్బులను పూర్తిగా చెల్లించాలని, అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా కిసాన్ మోర్చ, నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులు తమ వ్యవసాయ భూముల్లో దుక్కులు దున్ని సిద్దంగా ఉన్నందున అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పటిష్టమైన విజిలెన్స్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం పెండింగ్‌లో ఉన్న రెండు సీజన్ల రైతు భరోసా అందించడంతో పాటు, రుణమాఫీ చేయాలన్నారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యానికి వెంటనే క్వింటాల్‌కు రూ.500 చెల్లించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, కేరళ రాష్ట్ర ఇన్‌చార్జి గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పిండి పాపిరెడ్డి, పట్టణ(1) అధ్యక్షుడు గడ్డం మహేశ్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి హనుమంతురెడ్డి అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుండ్ల సాయన్న, గుండా నవీన్ రెడ్డి మత్స్యశాఖ కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు బైరగోని రాజయ్య, బీజేపీ రాష్ట్ర ఫామ్ మెకానిజెస్సీల్ కన్వీనర్ డి.కోటేశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసోజు యాదగిరిచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బేరు సత్తయ్య గౌడ్, బిపంగి జగ్జీవన్, మంగినపల్లి కిషన్, అక్కెనపల్లి బలరాం, తిక్కనబోయిన బంగారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేతిలో సీఎం రేవంత్ ఓ కీలుబొమ్మ.. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సెటైర్లు

తెలంగాణ రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. ఎవరికి దొరికింది వారు దోచుకుంటున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సీఎం, మంత్రులు ఎవరి దోపిడీ వాళ్లదేనని అన్నారు. ఐకేపీ కేంద్రాల్లోనే వడ్లు ముక్కి మొలకలొచ్చేస్తున్నాయని.. 60 రోజులైనా వడ్లు కొనలేదంటే ఇంతకంటే దారుణం ఉంటుందా అని మండిపడ్డారు. ఐకేపీ కేంద్రాల్లో రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూర్ గ్రామం ఐకేపీ సెంటర్‌లో తడిసి మొలకెత్తిన వడ్లను మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. రుతుపవనాలు వచ్చి దుక్కి దున్నాల్సిన రైతులు ధాన్యం కుప్పల వద్ద కాపలా కాయాల్సి వస్తుందని అన్నారు. వడ్లు కొనే దిక్కు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంటాలైన తర్వాత మిల్లుల్లో రైతులతో బేరాలు జరుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులకొకసారి వచ్చే లారీల కోసం రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుందని.. చివరికి రైతులు దళారుల కాళ్లు పట్టుకునే దుస్థితి దాపురించింది అన్నారు.పంట పండించేందుకు కష్టపడ్డ రైతు.. వడ్లు అమ్ముకునేందుకు మరింత కష్టపడుతున్నాడని జగదీశ్ రెడ్డి అన్నారు. అన్నిరంగాలతో పాటు రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అన్యాయం చేసిందని ఆరోపించారు. ఐకేపీ కేంద్రాల్లో గింజలేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు చేతిలో రేవంత్ రెడ్డి కీలుబొమ్మ అని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో చంద్రబాబు ఆడించినట్లుగా రేవంత్ రెడ్డి ఆడుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నదులు మళ్లీ దోపిడీకి గురవుతున్నాయని అన్నారు. రేవంత్ కేసుల భయంతో ప్రధాని మోదీ కాళ్లు మొక్కే పనిలో ఉన్నాడని విమర్శించారు. మన సంపద ఆంధ్రకు దోచిపెట్టే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికే కృష్ణా నది దోపిడీ అయిపోయిందని.. బనకచర్లతో గోదావరి దోపిడీకి మరో కుట్ర జరుగుతుందని అన్నారు. బనకచర్ల ద్వారా గోదావరి జలాలు దోపిడీ జరుగుతున్నా రేవంత్ రెడ్డి మొద్దు నిద్రపోతున్నాడని విమర్శించారు. బీజేపీ , టీడీపీ , కాంగ్రెస్ కలిసి తెలంగాణా నీటిని దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.కేసుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటే.. మంత్రులు చంద్రబాబుతో పైరవీలు చేయిస్తున్నారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మంత్రులు కమీషన్ల పనిలో ఉంటే.. చంద్రబాబు తెలంగాణ నీళ్లను దోచుకుంటున్నాడని ఆరోపించారు.

# హాస్పిటల్ విజిట్ పేరుతో .. పిక్నిక్ వెళ్లిన అయిదుగురు ఖైదీలు



జైపూర్ : రాజస్థాన్‌లోని జైపూర్ సెంట్రల్ జైలు ఖైదీలు ఫుల్ ఎంజాయ్ చేశారు. రెగ్యులర్‌గా జరిగే హాస్పిటల్ విజిట్ పేరుతో.. ఓ అయిదుగురు ఖైదీలు పిక్నిక్ వెళ్లారు. 5 నిమిషాల ఆస్పత్రి విజిట్ కాస్త.. సిటీ టూర్‌గా మారింది ఆ ఖైదీలకు. బ్రేక్ టైంలో వాళ్లు హోటళ్లకు వెళ్లారు. భార్యలు, గర్ల్‌ఫ్రెండ్స్‌ను కలిశారు. పోహా బ్రేక్ ఫాస్ట్ కూడా చేశారు. ఈ కేసులో అయిదుగురు కానిస్టేబుళ్లు, నలుగురు ఖైదీలు, నలుగురు బంధువులను అరెస్టు చేశారు. జైలు నుంచి బయటకు వెళ్లి స్వేచ్ఛగా గడిపేందుకు కానిస్టేబుళ్లకు ఖైదీలు లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలుఉన్నాయి.రఫిక్ బక్రి, భన్వర్ లాల్, అంకిత్ బన్సాల్, కరణ్ గుప్తా అనే ఖైదీలు ఆస్పత్రి విజిట్ పేరుతో సిటీలో చక్కర్లు కొట్టారు. ఎస్ఎంఎస్ ఆస్పత్రి వెళ్లేందుకు మెడికల్ చెకప్ అప్రూవల్ తీసుకున్న ఆ నలుగురు హంగామా చేశారు. కేవలం ఒకే ఒక్క ఖైదీ మాత్రం చెప్పినట్లు జైలుకు వచ్చాడు. సాయంత్రం 5.30 నిమిషాల వరకు ఖైదీల్లో ఒక్కరు కూడా టైంకు రాలేదు.రఫిక్, బన్వర్‌లు.. భార్యలను, గర్ల్‌ఫ్రెండ్స్‌ను కలిశారు. జాలుపుర హోటల్ వద్ద వాళ్లు కలుసుకున్నారు. ఆ తర్వాత రఫిక్ భార్య నార్కోటిక్స్ మత్తు పదార్థాలతో దొరికింది. ఎన్డీపీఎస్ చట్టం కింద ఆమెపై కేసు బుక్ చేశారు. ఎయిర్‌పోర్టు వద్ద ఉన్న ఓ హోటల్‌లో అంకిత, కరణ్ ఉన్నట్లు గుర్తించారు. బ్రేక్‌ఫాస్ట్‌లో వాళ్లు పోహా తీసుకున్నారు. అంకిత గర్ల్‌ఫ్రెండ్ రూమ్ బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఓ హోటల్ వద్ద కరణ్ బంధువు ఒకరు 45 వేల నగదుతో దొరికాడు. అనేక మంది ఖైదీల ఐడీ కార్డులను కూడా గుర్తించారు.జైలులో ఉన్న ఖైదీలు రహస్యంగా ఆపరేషన్ నిర్వహించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఏప్రిల్ నుంచి సుమారు 200 ఫోన్ కాల్స్‌ను పరిశీలించామని, దాని ద్వారా ఖైదీల గురించి తెలిసినట్లు దర్యాప్తుదారులు చెప్పారు. సవాయి మాన్ సింగ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జైపూర్ సెంట్రల్ జైలులో అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోతున్నారా?



ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం అనేది చాలామందికి ఇష్టమైన అలవాటు. దీని వల్ల చాలా రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్యం పరంగా చూస్తే ఇది చాలా ప్రమాదకరమైన అలవాటు. దీని వల్ల చాలా రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఈ అలవాటును మార్చుకోవడానికి ప్రయత్నించాలి. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నిద్ర అవసరం. అందుకే, ఆరోగ్యకరమైన నిద్ర అలవాట్లను పాటించడం చాలా ముఖ్యం. ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం వల్ల వచ్చే సమస్యలు: ఊపిరితిత్తుల సమస్యలు: ముఖంపై దుప్పటి కప్పుకున్నప్పుడు శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందదు. దీని వల్ల ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. దీర్ఘకాలంలో ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. దుప్పటిలోని కార్బన్ డయాక్సైడ్ శరీరంలోకి వెళ్లి, ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, తలనొప్పి, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాకశం ఉంది. "తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?" చర్మ సమస్యలు: దుప్పటిలోని మురికి, చెమట చర్మానికి హాని కలిగిస్తాయి. దీని వల్ల ముఖంపై మొటిమలు, అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలాగే, చర్మం రంగు మారడం, ముడతలు పడడం వంటి సమస్యలు కూడా వచ్చే అవకాదం ఉంది. గుండె సమస్యలు: శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందకపోవడం వల్ల గుండెపై భారం పెరుగుతుంది. దీని వల్ల గుండెకు సంబంధించిన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. మెదడుకు హాని: దీర్ఘకాలంగా ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం వల్ల మెదడుకు సరిపడా ఆక్సిజన్ అందకపోవడం వల్ల మెదడుకు హాని కలిగే ప్రమాదం ఉంది. "ముఖం మీద ముడతలు రాకుండా యవ్వనంగా కనబడాలంటే ఏం చెయ్యాలి?" జుట్టు రాలడం: దుప్పటి వల్ల జుట్టు మూలాలు దెబ్బతింటాయి. దీని వల్ల జుట్టు రాలడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖంపై దుప్పటి కప్పుకోకుండా ఎలా నిద్రించాలి? చలికాలంలో చలి వల్ల ముఖంపై దుప్పటి కప్పుకోవడం సహజం. కానీ, రుమాలు లేదా లైట్ వెయిట్ బ్లాంకెట్‌తో ముఖం కప్పుకోవచ్చు. క్రమం తప్పకుండా గదిని గాలి వెళ్లేలా చూడాలి. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. వెచ్చని దుస్తులు ధరించడం వల్ల చలిని తట్టుకునే శక్తిని పెంచుతుంది. చలికాలంలో దుప్పటి కప్పుకోవడం అలవాటు చేసుకున్నవారు, ఊపిరితిత్తుల సమస్యలు, గుండె జబ్బులు ఉన్నవారు ముఖంపై దుప్పటి కప్పుకోవడం మరింత ప్రమాదకరం. నిద్రించే ముందు గదిని వెలుగులతో నింపి, ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. రాత్రి సమయంలో తేలికపాటి భోజనం చేయడం మంచిది. నిద్రించే ముందు మొబైల్, టీవీ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించకూడదు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మంచిది.

# చలికాలంలో యాపిల్ తింటే ఏమౌతుందో తెలుసా..?



"రోజూ ఒక యాపిల్ తింటే, వైద్యుడి అవసరం ఉండదు" అనే పాత సామెతను మీరు విని ఉంటారు. ఈ సామెతలో ఎంతో నిజం దాగి ఉంది. యాపిల్ పండు అనేది పోషకాల గని. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే కొన్ని సందర్భాల్లో యాపిల్ తినడం వల్ల కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. ఏ పండునైనా అధికంగా తింటే జీర్ణ సమస్యలు, వాయువు, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. యాపిల్ కూడా అంతే.యాపిల్ గింజల్లో అమిగ్డాలిన్ అనే పదార్థం ఉంటుంది. దీనిని మనం ఎక్కువ మొత్తంలో తీసుకుంటే హానికరం. అయితే కొన్ని గింజలు తినడం వల్ల ప్రాణాంతకం కాదు.కొంతమందికి యాపిల్స్ పట్ల అలర్జీ ఉండవచ్చు. అలాంటి వారు యాపిల్స్ తినకూడదు.యాపిల్స్ ఆమ్లంగా ఉంటాయి. ఎక్కువ మొత్తంలో తింటే దంతాల ఎనామిల్‌పై ప్రభావం పడవచ్చు. ఆపిల్ లవర్స్‌కు మోస్ట్ అవైటెడ్ అప్‌డేట్.. మొదటిసారి పలు కొత్త ఫీచర్స్ పరిచయం" చలికాలంలో యాపిల్ తినడం వల్ల వచ్చే నష్టాల కంటే ప్రయోజనాలే ఎక్కువ.యాపిల్‌లో ఉండే విటమిన్ సి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.యాపిల్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.యాపిల్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి మంచిది. యాపిల్ తినడం వల్ల కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. యాపిల్ ఒక ఆరోగ్యకరమైన పండు. అయితే ఏదైనా ఆహారం అధికంగా తినడం మంచిది కాదు. అందుకే యాపిల్‌ను మితంగా తీసుకోవడం మంచిది. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే డాక్టర్‌ను సంప్రదించి ఆపిల్ తినడం గురించి తెలుసుకోవడం మంచిది.

# కోడిగుడ్డుతో పాటు వీటిని అస్సలు తినొద్దు.. తిన్నారో..?

కోడిగుడ్డు పోషకపరంగా సమృద్ధిగా ఉండే ఆహారం. ఇది ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు వంటి అనేక శక్తివంతమైన పోషకాలను అందిస్తుంది. అయితే, కొన్నిపదార్థాలను కోడిగుడ్డు తిన్న వెంటనే తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఇవి జీర్ణ సమస్యలు, విషపూరితం, లేదా శరీరానికి అనవసరమైన ప్రభావాలను కలిగించవచ్చు. కాబట్టి కోడిగుడ్డు తిన్న తర్వాత ఏ ఆహారాలు తీసుకోవద్దో తెలుసుకోవడం చాలా ముఖ్యం. 1. పాల ఉత్పత్తులు కోడిగుడ్డు తిన్న తర్వాత వెంటనే పాలు లేదా పాల ఉత్పత్తులు (మరువండి కాఫీ, లస్సీ, మజ్జిగ) తినడం హానికరం. కోడిగుడ్డు – పాలు రెండూ ప్రోటీన్లలో అధికంగా ఉంటాయి. వీటిని ఒకేసారి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పడుతుంది, ఇది అజీర్ణం, అసౌకర్యాన్ని కలిగించవచ్చు. "సామాన్యులకు షాక్.. కొండ దిగనంటున్న కోడిగుడ్డు ధరలు!" 2. చేపలు కోడిగుడ్డు తిన్న తర్వాత చేపలను తినడం పూర్తిగా నివారించాలి. కోడిగుడ్డు, చేపలు రెండూ ప్రోటీన్ సమృద్ధిగా ఉంటాయి, కానీ వీటి జీర్ణప్రక్రియలో తేడా ఉంటుంది. వీటిని కలిపి తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, అలర్జీ, లేదా చర్మ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. 3. పండ్లు కోడిగుడ్డు తిన్న వెంటనే నిమ్మకాయ, నారింజ వంటి అమ్లపు పండ్లు తినడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. గుడ్లలోని ప్రోటీన్, పండ్లలోని యాసిడ్ పరస్పరం ప్రతికూలంగా పనిచేయవచ్చు, ఫలితంగా అసిడిటీ లేదా గ్యాస్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. 4. ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ గుడ్డు తిన్న వెంటనే ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ తాగితే సమస్యలను కలిగిస్తుంది. ఇది శరీరంలో ఫాస్పరస్ , కాల్షియం లాంటి ఖనిజాల సమతుల్యతను దెబ్బతీసే అవకాశం ఉంది. "భారీగా పెరిగిన చికెన్ ధర" ఖనీలివతీవట ఃఎ 5.చక్కెర అధికంగా ఉండే ఆహారాలు గుడ్డు తిన్న వెంటనే చాక్లెట్స్, కేకులు, లేదా ఇతర షుగర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం అనారోగ్యకరం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అసమతుల్యంగా మార్చి జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. 6. మసాలా పదార్థాలు కోడిగుడ్డు తిన్న తర్వాత మసాలా అధికంగా ఉన్న ఆహారాలను తినడం జీర్ణక్రియకు హానికరం. గుడ్డుతో పాటు పచ్చిమిర్చి, ఎండుమిరప పౌడర్ వంటి పదార్థాలు తీసుకుంటే గ్యాస్, అసిడిటీ సమస్యలు అధికమవుతాయి. 7. చల్లని నీరు గుడ్డు తిన్న వెంటనే చల్లని నీటిని తాగడం శరీరానికి హాని చేస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తూ కడుపు నొప్పి , అజీర్ణ సమస్యలకు దారితీస్తుంది. "ఙ్త్రుఎతీనీతిట: మీకు థైరాయిడ్ సమస్య ఉందా.. అయితే ఈ ఆహారం తీసుకోండి.." ఎందుకు ఈ ఆహారాలను తీసుకోవద్దు? కోడిగుడ్డులోని ప్రోటీన్ జీర్ణమవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది. విభిన్న రకాల ఆహారాలను కలిపి తీసుకోవడం జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. కొన్ని ఆహారాలు గుడ్లతో కలిపి తింటే ఫుడ్ పాయిజనింగ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కోడిగుడ్డు తిన్న తర్వాత కొన్ని ఆహారాలపై శరీరం ప్రతికూలంగా స్పందించి అలర్జీ కారణం కావచ్చు. కోడిగుడ్డులోని పోషకాలు శరీర వేడిని పెంచుతాయి. అదే సమయంలో కొన్ని ఆహారాలు చల్లదనాన్ని కలిగిస్తాయి, ఇది శరీరంలోని సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. సురక్షితమైన పద్ధతులు కోడిగుడ్డు తిన్న 1–2 గంటల తర్వాత మాత్రమే ఇతర ఆహారాలను తీసుకోవడం మంచిది. సహజ శక్తిని అందించే తాజా నీళ్లు లేదా గోరువెచ్చని నీరు తీసుకోవడం శ్రేయస్కరం. గుడ్డుతో పాటుగా తేలికైన ఆహారాన్ని తీసుకోవడం శరీరానికి మేలు చేస్తుంది. కోడిగుడ్డు తిన్న తర్వాత ఏ ఆహారాలను తీసుకోవాలో తెలిశాక, వాటిని దూరంగా ఉంచడం ద్వారా ఆరోగ్య సమస్యలు నివారించవచ్చు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం మాత్రమే కాకుండా, శరీరానికి సౌకర్యాన్ని కలిగించడంలో కూడా ఉపయోగపడుతుంది. ఆహారపు అలవాట్లను సరైన పద్ధతిలో పాటించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

# చలికాలం అని వేడినీటి స్నానం చేస్తున్నారా?




చలికాలంలో చలిగా ఉంటుందని దాదాపుగా అందరూ వేడినీటి స్నానం చేస్తుంటారు. అయితే వేడినీటి స్నానం చేయడం మంచిదేకానీ దీనివల్ల లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయి. ఆయుర్వేద వైద్యులు చెబుతున్నదాని ప్రకారం ఏ కాలమైనా చన్నీళ్ల స్నానం ఎంత ఎక్కువసేపు చేస్తే అంత మంచిది. అయితే చలికాలంలో చలిని భరించలేనివారు వేడినీటితో చేస్తారు. దీనివల్ల కలిగే లాభాలు, నష్టాలను తెలుసుకుందాం. వేడినీటి స్నానం చేయడం వల్ల కలిగే లాభాలు శరీరం వేడెక్కుతుంది: చలికాలంలో శరీరం వేడెక్కడానికి ఇది సహాయపడుతుంది. కండరాల నొప్పులు తగ్గడం: వేడి నీరు కండరాలను సడలిస్తుంది. మనశ్శాంతి: వేడినీటి స్నానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. నిద్ర మెరుగుపడుతుంది: వేడి నీరు నిద్రను ప్రేరేపిస్తుంది. "ఈ నూనెలు కలిపి రాయండి... జుట్టు తాటిచెట్టులా పెరుగుతుంది!" వేడినీటి స్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు: చర్మం పొడిబారడం: వేడి నీరు చర్మంలోని నూనెను తీసేసి పొడిగా చేస్తుంది. దీనివల్ల దురద, చికాకు, పగుళ్లు ఏర్పడతాయి. చర్మం ఎర్రబడటం: అధిక ఉష్ణోగ్రత చర్మాన్ని ఎర్రబడేలా చేస్తుంది. చర్మం దురద: చర్మం పొడిబారడం వల్ల దురద రావచ్చు. చర్మం చికాకు: కొంతమందికి వేడి నీటివల్ల అలర్జీ వస్తుంది. జుట్టు పాడవుతుంది: వేడి నీరు జుట్టును పొడిగా చేసి, జుట్టు రాలడానికి కారణమవుతుంది. కండరాల నొప్పులు: వేడి నీరు కండరాలను సడలిస్తుంది. కానీ అధికంగా వేడి నీటిని ఉపయోగించడం వల్ల కండరాలు బిగుతుగా మారి నొప్పులు వస్తాయి. గుండెకు సంబంధించిన సమస్యలు: వేడి నీటి స్నానం వల్ల గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారికి అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. గోరువెచ్చని నీరు వాడాలి గోరువెచ్చని నీరు: చాలా వేడి నీరు కాకుండా, గోరువెచ్చని నీరు స్నానానికి ఉపయోగించడం మంచిది. మాయిశ్చరైజర్: స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. అధిక సమయం వేడినీటిలో ఉండొద్దు. అయితే చర్మ సమస్యలు ఉన్నవారు వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

# నిద్రపోయే ముందు గ్లాసు వేడి నీళ్లు తాగితే చాలు.. మీ శరీరంలో ఊహించని మార్పులు తథ్యం!

వేడి నీళ్లు తాగడం మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా రాత్రి నిద్రపోయే ముందు వేడి నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మన పూర్వీకుల నుండి వస్తున్న ఒక సాంప్రదాయం. ఈ ఆచారం వెనుక శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. ఇది జీర్ణవ్యవస్థ మెరుగుపరుస్తుంది, శరీర శుభ్రత, మెరుగైన నిద్రను, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. దీన్ని దైనందిన అలవాటుగా చేసుకుంటే మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది. 1. జీర్ణశక్తి మెరుగుపరుస్తుంది వేడి నీరు జీర్ణవ్యవస్థను స్నిగ్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత వేడి నీరు తాగడం ఆహారం సులభంగా జీర్ణమవ్వడానికి ఉపయోగపడుతుంది. ఇది అసిడిటీ, అపచయం, గ్యాస్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. "కామపిచాచి ఆంటీతో టెక్కీకి లింక్, పోర్న్ వీడియో యాంగిల్స్ లో ?, ఓపికలేదని ఏం చేశాడంటే ! " 2. శరీర డిటాక్సిఫికేషన్ వేడి నీరు శరీరంలో ఉన్న విషపదార్థాలను బయటకు తీయడంలో సహాయపడుతుంది. నిద్రకు ముందు వేడి నీటిని తాగడం ద్వారా రాత్రంతా శరీరం శుభ్రపరచే ప్రక్రియ చురుకుగా సాగుతుంది. తద్వారా శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. 3. మెరుగైన నిద్ర వేడి నీరు శరీరాన్ని సేదతీరి చేస్తుంది. ఇది కండరాల ఉపశమనానికి తోడ్పడుతుంది, తద్వారా నిద్రలో రాత్రంతా ప్రశాంతత పొందవచ్చు. ఆందోళన లేదా ఒత్తిడి ఉన్నప్పుడు వేడి నీటిని తాగడం అనేది నిద్రను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. 4. బరువు తగ్గడంలో సహాయం వేడి నీరు మెటబాలిజాన్ని వేగవంతం చేస్తుంది. రాత్రి వేడి నీటిని తాగడం శరీరంలో కొవ్వు కరుగుదలకు సహాయపడుతుంది. ఇది ఆకలిని నియంత్రించడం ద్వారా తిన్న ఆహారాన్ని సమతుల్యంగా శరీరం పచించుకునేలా చేస్తుంది. "నైట్ షిఫ్ట్ చేస్తే ఏమౌతుందో తెలుసా..?" ఖనీలివతీవట ఃఎ 5. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది వేడి నీరు అతిసున్నితమైన జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. రాత్రి వేడి నీరు తాగడం మలబద్ధకాన్ని తగ్గించడంలో మరియు మరునాడు తెల్లవారుజామున శుభ్రత సులభంగా జరగడంలో సహాయపడుతుంది. 6. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది వేడి నీరు రక్తనాళాలను విస్తరించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రాత్రి సమయంలో శరీరానికి సరైన ఆక్సిజన్ సరఫరా కల్పించడంలో సహాయపడుతుంది. 7. చర్మానికి మేలు వేడి నీరు చర్మానికి ఆంతరంగిక శుభ్రతను అందిస్తుంది. రాత్రి వేడి నీటిని తాగడం ద్వారా చర్మానికి తేమ అందుతుంది, అలాగే చర్మం ప్రకాశవంతంగా, ఆరోగ్యవంతంగా కనిపిస్తుంది. "రాత్రి భర్తతో సినిమాకు వెళ్లిన భార్య, ప్రియుడిని పిలిపించి ?, మిడ్ నైట్ మసాలతో ఫినిష్ చేసింది ! " 8. గ్లాండ్ ఫంక్షన్‌లో సహాయపడుతుంది వేడి నీరు గ్లాండ్‌ల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా థైరాయిడ్ గ్లాండ్, అదేసమయంలో ఇతర ముఖ్యమైన హార్మోన్ ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. వేడి నీరు తాగే పద్ధతి – జాగ్రత్తలు నీటిని సుమారు 40–50ీఅ చల్లబడిన తర్వాత తాగాలి. వేడి నీటిలో లెమన్ జ్యూస్ లేదా తేనె కలపడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నీరు తాగిన తర్వాత వెంటనే పడుకోకుండా కొన్ని నిమిషాలు కూర్చోవడం మంచిది. నీరు అత్యధిక వేడి ఉండకూడదు, అది నోటికి లేదా జీర్ణవ్యవస్థకు హాని చేస్తుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవాలి.వేడి నీటిని అధిక పరిమాణంలో తాగడం కూడా శరీరానికి ఇబ్బందిని కలిగించవచ్చు. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.






# ఆ యువ హీరో మీద ఆశలు పెట్టుకున్న బేబమ్మ..!

తొలి సినిమా ఉప్పెనతో సెన్సేషనల్ హిట్ అందుకున్న కృతి శెట్టి ఆ హిట్ తో సూపర్ క్రేజ్ అందుకోగా ఆ నెక్స్ట్ అరడజను అవకాశాలు అందుకుంది. ఉప్పెన తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు సినిమాలు పర్వాలేదు అనిపించగా ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ కూడా నిరాశ పరిచాయి. అదేంటో మొదటి రేంజ్ హిట్ కృతి శెట్టి చేసిన ఏ సినిమా అందుకోకపోవడంతో అమ్మడికి అవకాశాలు కూడా రాకుండా అయిపోయింది. లాస్ట్ ఇయర్ శర్వానంద్ తో మనమే సినిమా చేసినా లాభం లేకుండా పోయింది. ప్రస్తుతం కృతి శెట్టి చేతిలో ఉన్న సినిమా ఒ.ఎ.ఐ ఒక్కటే. తమిళ యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథ్ హీరోగా విఘ్నేష్ శివన్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా అది. ఆ సినిమా మీదే బేబమ్మ ఆశలన్నీ పెట్టుకుంది. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో ప్రదీప్ సినిమాలన్నీ యూత్ ఫుల్ హిట్లుగా మారుతున్నాయి. ఒ.ఎ.ఐ సినిమా కూడా ఇదే రేంజ్ లో ఉంటుందని అంటున్నారు. ప్రదీప్ చేస్తున్న సినిమాల్లో హీరోయిన్స్ కి కూడా సూపర్ క్రేజ్ ఏర్పడుతుంది. లవ్ టుడేతో ఇవానా గ్రాండ్ సక్సెస్ అందుకుని టాప్ లీగ్ లోకి వెళ్లగా డ్రాగన్ తో కయదు లోహర్ కి క్రేజ్ పెరిగింది.



ఇక అదే దారిలో కృతి శెట్టికి కూడా లక్ కలిసి వస్తుందని ఆశిస్తున్నారు. ఎల్.ఐ.కె లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అంటూ రాబోతున్న ఈ సినిమా కథ కూడా డిఫరెంట్ గా ఉండబోతుందని టాక్. దామోదర ప్రసాద్ యూత్ ఫుల్ సినిమాలతో ప్రదీప్ రంగనాథ్ చేస్తున్న ప్రయత్నాలన్నీ కూడా సూపర్ సక్సెస్ అందుకుంటున్నాయి. ఒ.ఎ.ఐ కూడా అదే దారిలో హిట్ పడితే కృతి శెట్టికి ఒక పెద్ద రిలీఫ్ వచ్చినట్టు అవుతుంది. మరి బేబమ్మకి ఈ సినిమా ఎంత లక్ అవుతుంది అన్నది చూడాలి. వరుస హిట్లు పడుతుంటే ఛాన్స్ లు వస్తాయి కానీ ఫ్లాపుల వల్ల అవకాశాలు మిస్ అవుతాయి. ప్రదీప్ ఎల్.ఐ.కె తో పాటు తమిళంలో కృతి శెట్టి జీనీ సినిమా కూడా చేస్తుంది. ఈ రెండు సినిమాల మీదే అమ్మడు కెరీర్ ఆధారపడి ఉందని చెప్పొచ్చు.తెలుగు, తమిళ్ మాత్రమే కాదు మలయాళంలో కూడా ప్రయత్నాలు చేస్తుంది కృతి శెట్టి. ఆల్రెడీ అక్కడ టోవినో థామస్ తో ఏ.ఆర్.ఎం సినిమా చేసింది బేబమ్మ.

# లండన్ ప్రిన్సెస్‌తో టాలీవుడ్ దర్శకుడు టాలీవుడ్

టాలీవుడ్ దిగ్గజ దర్శకుల జాబితాలో సుకుమార్ పేరు ముందు వరుసలో ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. కెరీర్ ఆరంభం నుంచి విభిన్నమైన సినిమాలను రూపొందించడం ద్వారా సుకుమార్ టాప్ స్టార్ డైరెక్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. అత్యధిక పారితోషికం తీసుకునే దర్శకుడిగానూ సుకుమార్ నిలిచాడు. పుష్ప 2 సినిమాతో ఇండియాస్ టాప్ డైరెక్టర్‌గా సుకుమార్ నిలిచారు. పుష్ప 2 ఏకంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అందుకే సుకుమార్ తదుపరి సినిమా కోసం ఆయన అభిమానులు మాత్రమే కాకుండా దేశ వ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.సుకుమార్ తదుపరి సినిమా చరణ్ తో చేయబోతున్నాడు. పుష్ప 2 సినిమా తర్వాత బ్రేక్ తీసుకుని హాలీడేస్‌ను సుకుమార్ ఎంజాయ్ చేస్తున్నాడు. గత కొన్ని నెలలుగా విదేశాల్లోనే టైమ్ స్పెండ్ చేస్తూ ఫ్యామిలీతో ఎంజాయ్ చేసుకున్న సుకుమార్ తాజాగా లండన్‌లో ప్రత్యక్షం అయ్యాడు. శుక్రవారం రాత్రి లండన్‌లోని విండ్సర్ కాజిల్‌లో ఏర్పాటు చేసిన ప్రెసిడెంట్స్ కౌన్సిల్ డిన్నర్ కార్యక్రమంలో సుకుమార్ సతీ సమేతంగా పాల్గొన్నాడు. ఆ సమయంలో లండన్ ప్రిన్సెస్ రాయల్ అన్నేను సుకుమార్ కలిశాడు. ఆ సమయంలో రాయల్ అన్నేతో సుకుమార్ దంపతులు మాటమంతి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమెతో కలిసి సుకుమార్ దంపతులు నవ్వులు చిందిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి.



దామోదర ప్రసాద్ దర్శకుడిగా ప్రసిద్ధి గాంచిన సుకుమార్‌కి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీకి చెందిన అతి సుకుమార్‌కి ఈ గౌరవం దక్కడం మొత్తం ఇండియన్ సినిమాకు దక్కిన గౌరవంగా భావించాలి. సుకుమార్ సొంతం చేసుకున్న ఈ అరుదైన గౌరవంను ఆయన ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలను వారు తెగ షేర్ చేస్తున్నారు. అయితే ఎందుకు సుకుమార్ ఈ భేటీకి హాజరు అయ్యాడు, ఎలా ఆయనకు ఆహ్వానం దక్కిందని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఇలాంటి ప్రెసిడెంట్స్ డిన్నర్‌కి డబ్బులు పెట్టుకుని మరీ కొందరు వెళు ఉంటారని, సుకుమార్ ఎలా వెళ్లి ఉంటారని కొందరు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ను రెండు పార్ట్‌లుగా తీయడం కోసం దాదాపు ఐదేళ్ల సమయం తీసుకున్న సుకుమార్ తన తదుపరి సినిమాను రామ్ చరణ్ తో తీసేందుకు రెడీ అవుతున్నాడు. వచ్చే ఏడాదిలో సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి. సుకుమార్, రామ్ చరణ్ కాంబోలో ఇప్పటికే రంగస్థలం సినిమా వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే మరోసారి వీరి కాంబోలో మూవీ వస్తే కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందనే విశ్వాసంను మెగా ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో నటిస్తున్నాడు. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను రూపొందిస్తున్నాడు. పెద్ది తర్వాత చరణ్, సుకుమార్ కాంబో మూవీ పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి.

# ఒక్క సినిమా కోసమే బంద్ కరెక్ట్ కాదు: దామోదర ప్రసాద్

ఎగ్జిబిటర్లు థియేటర్ల బంద్‌కు పిలుపునివ్వడంతో చాలా వరకు పెద్ద సినిమాల రిలీజ్‌లు ఇబ్బందికరంగా మారడం తెలిసిందే. దీనిపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించిన ఫిల్మ్ ఛాంబర్ జూన్ 1న థియేటర్ల బంద్ అంటూ ఏమీ ఉండదని తాజాగా ప్రకటించింది. ఎగ్జిబిటర్లు పర్సంటేజ్ విధానాన్ని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. కేవలం ఒకే ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్లను బంద్ చేస్తున్నాం అనడం కరెక్ట్ కాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి. చిత్ర పరిశ్రమలో వంద సమస్యలు ఉన్నాయి. అన్నీ ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉన్నాయి.థియేటర్ల పర్సంటేజ్ విషయమై గత కొన్నేళ్లుగా ఎలాంటి చర్చ జరగలేదు. ప్రస్తుతం జరుగుతోంది. తర్వాత రోడ్‌మ్యాప్ ఏంటనేది నిర్ణయిస్తాం. మూడు సెక్టార్ల నుంచి కమిటీ వేస్తున్నాం. నిర్ణీత సమయంలోగా సమస్యలు పరిష్కరించుకుంటాం. ఈ నెల 30న జరిగే సమావేశంలో కమిటీ ఎవరనేది నిర్ణయించుకుంటాం'అన్నారు. అయితే దామోదర ప్రసాద్ 'కేవలం ఒకే ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్లను బంద్ చేస్తున్నాం అనడం కరెక్ట్ కాదు' అనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఆయన చెప్పింది పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు' గురించే అని అంతా కామెంట్‌లు చేస్తున్నారు. ఈ సినిమా రిలీజ్‌కు ముందు థియేటర్లు మూసివేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేయడం వల్లే థియేటర్ల బంద్‌కు ఎగ్జిబిటర్లు పిలుపునిచ్చారని ప్రచారం జరుగుతున్న వేళ దామోదర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రధాన చర్చగా మారడం గమనార్హం.



# మూడు సినిమాల కంటెంట్ తో గేమ్ ఛేంజర్ గేమ్ ఛేంజర్

ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ శంకర్ తో సినిమా చేస్తున్నాడని తెలియగానే ఫ్యాన్స్ అంతా ఎంతో ఆనందించారు. కానీ ఆ తర్వాత గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ పలు కారణాల వల్ల లేటవుతూ రావడంతో ఫ్యాన్స్ కు సినిమాపై ఇంట్రెస్ట్ పూర్తిగా తగ్గిపోయింది. శంకర్ సినిమా అంటే ఈ తలనొప్పి సహజమనుకున్నారంతా. ఆఖరికి మూడేళ్ల తర్వాత సినిమా రిలీజైంది. గేమ్ ఛేంజర్ సినిమా రిలీజయ్యాక అసలు చరణ్ ఈ సినిమా ఎలా చేశాడా అని అందరూ షాకయ్యారు. ఈ ఏడాది సంక్రాంతికి రిలీజైన గేమ్ ఛేంజర్ అతి పెద్ద డిజాస్టర్ గా మిగిలి నిర్మాత దిల్ రాజుకు చాలానే నష్టాన్ని మిగిల్చింది. అయితే ఈ సినిమా కోసం శంకర్, దిల్ రాజుతో చాలానే ఖర్చు పెట్టించాడు. ఒక బడ్జెట్ అనుకుని మొదలుపెట్టిన గేమ్ ఛేంజర్ చివరకు ఎక్కడికో వెళ్లి ఆగింది. శంకర్ సినిమాకు ముందు చెప్పిన దానికంటే ఎక్కువే బడ్జెట్ అవుతుందనేది అందరికీ తెలిసిన విషయమే. ప్రతీ సీన్‌కీ శంకర్ విపరీతంగా ఖర్చు పెట్టించే శంకర్, ఈ సినిమా కోసం కూడా అంతే ఖర్చు పెట్టించాడు. అయితే అన్ని సినిమాల కంటే శంకర్ గేమ్ ఛేంజర్ నిర్మాతతో ఎక్కువ ఖర్చు పెట్టించాడని రీసెంట్ గా బయటికొచ్చిన ఓ విషయం స్పష్టం చేస్తుంది. ఆ విషయం ఏంటంటే శంకర్ గేమ్ ఛేంజర్ సినిమాను ఏకంగా ఏడున్నర గంటల నిడివితో తీశాడట. ఆ విషయాన్ని ఆ సినిమాకు ఎడిటర్ గా వర్క్ చేసిన షమీర్ మహమ్మద్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఎడిటింగ్ టేబుల్ దగ్గరకు సినిమాకు సంబంధించిన ఫైనల్ రష్ దాదాపు ఏడున్నర గంటలు వచ్చిందని, దాన్ని మూడు గంటలకు ఎడిట్ చేశానని చెప్పాడు. దామోదర ప్రసాద్ అయితే తర్వాత కొన్ని పర్సనల్ రీజన్స్ వల్ల షమీర్ గేమ్ ఛేంజర్ నుంచి తప్పుకోగా, ఆ తర్వాత మరో ఎడిటర్ దాన్ని మరింత ట్రిమ్ చేశాడు. షమీర్ చెప్పిన దాన్ని బట్టి శంకర్ గేమ్ ఛేంజర్ సినిమాను మూడు సినిమాలకు సరిపోయో ఫుటేజ్ ను తీశాడంటే ఎడిటింగ్ లో ఎంత ఫుటేజ్ పోయిందో అర్థమవుతుంది. గేమ్ ఛేంజర్ రిలీజయ్యాక అందులో పని చేసిన చాలా మంది సినిమాలో మా సీన్స్ అన్నీ ఎడిటింగ్ లో కట్ చేశారని కూడా చెప్పారు. ఎడిటింగ్ లో నాలుగున్నర గంటల సినిమాను తీసేశారంటే ఈ సినిమాకు దిల్ రాజు తో శంకర్ ఎంత బడ్జెట్ పెట్టి వేస్ట్ చేయించాడో అర్థం చేసుకోవచ్చు.









# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.



కర్నూలు(విజయ సారథి):కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... :** 1) హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ చెందిన శిరీష, భాను రాథోడ్ లు రూ.3 లక్షలు తీసుకొని నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చి మోసం చేశారని కర్నూలు గణేష్ నగర్ చెందిన జమున ఫిర్యాదు చేశారు.

2)ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగనీ లేదా రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన సురేష్ రూ . 6 లక్షలు తీసుకొని మోసం చేశాని ఇంతవరకు జాబ్ ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వలేదని కర్నూలు , బాలాజీ నగర్ కు చెందిన నివేదిత ఫిర్యాదు చేశారు.


3) గుర్తుతెలియని వ్యక్తులు నా వివరాలు సేకరించి నా పేరు మీదుగా అసభ్య పదజాలంతో ఉత్తరాలు( ఫేక్ లెటర్స్ ) పంపుతున్నారని, వివిధ అడ్రస్సుల పేర్లతో ఉత్తరాలను రిజిస్టర్ పోస్ట్ కూడా చేస్తున్నారని గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కర్నూల్ , మద్దూర్ నగర్ కి చెందిన నగేష్ ఫిర్యాదు చేశారు.

4)మా పై ఉన్న కేసులు కొట్టి వేసినా కూడా, పొలాలను వ్యవసాయం చేసుకొనివ్వకుండా అడ్డుపడుతున్నారని , కొంతమంది వ్యక్తులు వచ్చి దుర్భాషలాడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామంలోనికి రానివ్వడం లేదని మంత్రాలయం మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన సుధాకర్, సుదర్శన్ , నర్సప్పలు ఫిర్యాదు చేశారు .

5) నాకు ఒకటే కుమారుడు. మద్యం సేవించేందుకు ప్రతి రోజూ డబ్బులు ఇవ్వాలని తల్లి అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి, ఇంట్లో ఉన్న వస్తువులు పగలగొట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూల్ పాతబస్తీకి చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారుఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పితో పాటు డి సి ఆర్ బి సిఐ గుణ శేఖర్ బాబు , స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, తేజ మూర్తి ఉన్నారు.

## బెంగళూరులోని రాజరాజేశ్వరి నగర్‌లోని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠాన్ని సందర్శించిన శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ

బెంగళూరు/మంత్రాలయం(విజయ సారథి): సోమవారం శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ, మఠం యొక్క 25వ వార్షికోత్సవాలలో భాగంగా బెంగళూరులోని రాజరాజేశ్వరి నగర్‌లోని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠాన్ని సందర్శించారు. ఈ శుభ సందర్భంగా, శ్రీ స్వామిజీ మఠం యొక్క కుంభాభిషేకాన్ని నిర్వహించారు, ఇది ఆధ్యాత్మికంగా ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. భక్తులు, శిష్యులు మరియు మఠం నిర్వహణ సమిష్టిగా శ్రీ శ్రీ స్వామిజీకి తులాభార మరియు పుష్పవృష్టి ద్వారా గురువందనాన్ని సమర్పించారు, వారి లోతైన భక్తి మరియు భక్తిని వ్యక్తం చేశారు.ప్రత్యేక నైవేద్యంగా, రాజరాజేశ్వరి నగర్ మఠం యొక్క ట్రస్టీలు భక్తి మరియు వేడుకల చిహ్నంగా శ్రీ మూల రామదేవరుకు వజ్రాలతో పొదిగిన హారాన్ని సమర్పించారు.భారతదేశ రక్షణ మరియు అంతరిక్ష రంగాలకు, ముఖ్యంగా ఆకాశ్ క్షిపణి వ్యవస్థ అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించిన ప్రముఖ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త, పద్మశ్రీ డాక్టర్ ప్రహ్లాద రామారావును కూడా శ్రీ స్వామిజీ ఆశీర్వదించి సత్కరించారు.దీని తరువాత, శ్రీ రాఘవేంద్ర స్వామిగలవారు బృందావనానికి మహా మంగళారతితో ముగిసిన శ్రీ మూల రామదేవర పూజను శ్రీ హెచ్.హెచ్. శ్రీ స్వామిజీ నిర్వహించారు.సాయంత్రం, శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానాన్ని సందర్శించిన ఆయనను రాజరాజేశ్వరి దేవస్థానం శ్రీ జయేంద్రపురి మహా స్వామిజీ మరియు హరిహరపుర మఠానికి చెందిన శ్రీ స్వయంప్రకాశక సచ్చిదానంద సరస్వతి స్వామిజీ హృదయపూర్వకంగా స్వాగతించారు. స్వామిజీలు పరస్పర గౌరవంతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు మరియు ఒకరినొకరు అభినందించుకున్నారు.



# తెలుగుదేశంపార్టీ జీవితకాలం సభ్యత్వం కార్డులను అందజేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి

కర్నూలు(విజయ సారథి):తెలుగుదేశంపార్టీ జీవితకాలం సభ్యత్వం (లక్ష రూపాయలు) తీసుకున్న తెలుగుదేశంపార్టీ 24 మంది నాయకులకు సోమవారం తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి శాశ్వతం సభ్యత్వ కార్డులను అందజేయడం జరిగినది. ఈ అంశంపై పార్టీ నాయకులు డి. విష్ణువర్ధన్ రెడ్డి, ఆకెపోగు ప్రభాకర్, కె.వి. సుబ్బారెడ్డి లతో కలిసి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా మరియు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ శాశ్వత సభ్యత్వం తీసుకున్న నాయకులను సత్కరించి వారికి కార్డులను అందజేయడం జరిగినది. ఈ శాశ్వత సభ్యత్వం రుసుమును పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు ఏర్పాటు చేసినటువంటి పార్టీ కార్యాకర్తల సంక్షేమ నిధికి చేరుతుందని, ఈ పార్టీ సంక్షేమ నిధి నుండి పార్టీ కార్యకర్తలను ఆపత్కాల సమయంలో ఆదుకోవడం, వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా అనుకోని సంఘటనలలో ప్రమాదవ శాత్తు మృతి చెందిన పార్టీ కుటుంబాల వారికి వారి పిల్లల భవిష్యత్తుకు సద్వినియోగపర్చడం జరుగుతుందని, దేశంలో ఏ పార్టీ కూడా కార్యకర్తల కోసం ఇంతగా చొరవ తీసుకోలేదని తెలియజేశారు. కర్నూలు జిల్లాలో 24 మంది శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారందరిని అభినందించారు.మే నెల 27,28,29 తేదీలలో కడపలో జరుగుగసున్న మహానాడుకు కర్నూలు జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.కడపలో మహానాడు జరుపుతుంటే వైసిపి నేతలకు ఉ




లికెందుకు పాలకుర్తి తిక్కా రెడ్డి సూటి ప్రశ్నతెలుగుదేశంపార్టీ ఆవిర్భావం (1982 మార్చి 29) నుండి పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ,,శే,, నందమూరి తారకరామారావు జన్మదినం (మే 28) ని పురస్కరించుకొని పార్టీ వార్షిక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకునే నిమిత్తం మే 27, 28, 29 తేదీలలో తెలుగుదేశంపార్టీ మహానాడు వేడుకను రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో నిర్వహించుకోవడం గత 40 సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతూ వస్తుందని, ఈ సంవత్సరం మహానాడు వేడుకలను రాష్ట్రంలోని కడప జిల్లాలో నిర్వహించుకోవడం జరుగుతుందని, ఆ యితే కొంత మంది వైసిపి కుహన నాయకులు మహానాడు వేడుకలపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయడాన్ని కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి తప్పు పట్టారు. కడప జిల్లా కూడా ఆంధ్రప్రదేశ్లోనే ఉంది అనే విషయాన్ని వైసిపి వారు గుర్తించుకోవాలి. వారనుకుంటున్నట్లు ఏ రాజకీయ దురుద్దేశాలు ఇందులే లేవని, తెలుగుదేశంపార్టీ కడప జిల్లాలలో విజయాన్ని సాధించినందున ఆ ప్రాంతానికి సంభందించిన తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తల ఆహ్వాన మేరకే కడప జిల్లాలో కడప మహానాడు జరుగుతుందని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ధరూర్ జేమ్స్, చంద్రశేఖర్, పి. హనుమంతరావు చౌదరి, ఎల్.వి.ప్రసాద్, మందా అఖిల్, పేరపోగు రాజు, వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

శ్రీశైలం(విజయ సారథి):యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ఈ నెల 31వ తేదీన ప్రధానాలయ ఎదురుగా గల గంగాధర మండపం వద్ద ప్రత్యేక యోగ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అదేవిధంగా జూన్ 21వ తేదీన కూడా అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహించబడుతుంది. గంగాధర మండపం వద్ద ఉదయం గం. 7.00లకు ఈ రెండు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాంతాలలో ప్రత్యేక యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగానే ఈ నెల 31వ తేదీన శ్రీశైలంలో ఈ యోగా కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి 24వ తేదీ నుంచి దేవస్థానం యోగా శిక్షణా కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తోంది.కాగా సోమవారం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి గంగాధర మండప ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ నెల 31 మరియు జూన్ 21వ తేదీన తలపెట్టిన యోగా కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాలకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి యోగా ప్రాముఖ్యతపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఆయా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. తదనుగుణంగా ప్రభుత్వం నిర్దేశించిన యోగా కార్యక్రమాలను దేవస్థానంలో చేపట్టడం జరుగుతోందన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ యోగా నిర్వహణ కార్యక్రమం కొరకు గంగాధరమండపం వద్ద విశాలమైన వేదికను ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు మురళీబాలకృష్ణను ఆదేశించారు. వేదికకు తగినట్లుగా సౌండ్ సిస్టమ్ ఉండాలన్నారు.వేదిక



ముందుభాగమున తగినంత మేరకు గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయాలన్నారు.నిపుణులు వేయించే ఆయా యోగాసనాలు స్పష్టంగా కనిపిచేందుకు వీలుగా ఎల్.ఈ.డి. స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు.యోగా కార్యక్రమ సమయములో తగినంత మంచినీరు, బిస్కెట్లను వేదిక వద్దనే అందుబాటులో ఉంచుకోవాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు.పజలలో అవగాహన కల్పించేందుకు వీలుగా యోగా నిర్వహించే ప్రదేశంలో తగిన విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలని కూడా ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా యోగా ప్రచారంలో భాగంగా ఎయిర్ బెలూన్ కూడా ఏర్పాటు చేయాలన్నారు..యోగా నిర్వహణకు గాను పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డిని ఆదేశించారు. యోగా నిర్వహణ సమయంలో అవసరం మేరకు భద్రతా సిబ్బందికి ప్రత్యేక విదులు కేటాయించాలని భద్రతా విభాగపు పర్యవేక్షకులు ఎం.మల్లికార్జునను ఆదేశించారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీబాలకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, ఇంఛార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి. చంద్రశేఖరశాస్త్రి, పి.వి. సుబ్బారెడ్డి, భద్రతా విభాగం పర్యవేక్షకులు ఎం. మల్లికార్జున, ఉద్యానవనాధికారి లోకేష్ సంబంధిత సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# యోగ-శిక్షణా కార్యక్రమం

- యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా దేవస్థానంలో యోగశిక్షణ
- మే 31వ తేదీన ప్రధానాలయ ముందుభాగంలో గల గంగాధరమండపం వద్ద యోగా కార్యక్రమం.
- జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహణ

శ్రీశైలం(విజయ సారథి):రాష్ట్రప్రభుత్వం యోగ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చిందని, ఈ మేరకు యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 22 వతేదీన జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారిగారు యోగ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా జరిపిన సమీక్షా సమావేశంలో ఆదేశించినట్లుగా ఆయా కార్యక్రమ నిర్వహణకు అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో ఆయా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.కాగా నంద్యాల జిల్లాలలో నాలుగు పర్యాటక ప్రాంతాలలో ప్రత్యేకంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమములో భాగంగా ఈ నెల 31వ తేదీన గంగాధరమండపంవద్ద ప్రత్యేక యోగ కార్యక్రమం నిర్వహించబడుతోంది.అదేవిధంగా జూన్ 21వ తేదీన కూడా గంగాధరమండపం వద్దనే అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించదుతోంది.ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి సిబ్బందికి మరియు స్థానికులకు దేవస్థానం యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఈ నెల 24వ తేదీన ప్రారంభమైన యోగ శిక్షణ కార్యక్రమాలు జూన్ 20వ తేదీ వరకు కూడా కొనసాగుతాయి. ప్రతీరోజు ఉదయం గం. 7.00ల నుంచి గం. 8.00ల వరకు ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. యోగా నిపుణులు ఈ శిక్షణా కార్యక్రమంలో యోగా సంబంధి అంశాలను




వివరిస్తున్నారు.కాగా ఈ రోజు (26.05.2025) జరిగిన శిక్షణా కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ మన భారతదేశంలో ఎన్నో వేల సంవత్సరాల నుంచి అభివృద్ధి చెందిన పలు శాస్త్రాలలో యోగ శాస్త్రం ఒకటి అని అన్నారు. యోగా మనసుకు శాంతిని, విశ్రాంతిని ఇవ్వగలుగుతుందన్నారు. ఈ యోగా అనేది అటు మనసుతో పాటు ఇటు శరీరానికి కూడా సంబంధించిందన్నారు. కాబట్టి మనిషి తన శరీరాన్ని సాధనగా చేసుకుని మనసును మార్గంగా చేసుకుని చేసే అద్భుతమైన ఆధ్యాత్మికయాత్రగా ఈ యోగాలో పేర్కొనవచ్చునని అన్నారు.ఈ ఆధ్యాత్మికగమనంలో ఆరోగ్యం, ఆనందం, ఆయువు, ఉపవుత్పత్తులుగా లభిస్తాయన్నారు.తరువాత కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యోగా శిక్షకులు, యోగాచార్య, గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలు వారు అందరిచేత, యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా వారు ప్రతీ ఆసనానికి కూడా వివరణ ఇస్తూ, యోగాపరమైన అంశాలను అధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం, ముద్రలు మొదలైనవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని చెప్పారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ కూడా యోగసాధన ద్వారా పొందవచ్చునని అన్నారు.కార్యక్రమములో వీరు తాడాసనము, వృక్షాసనము, వక్రాసనము, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధహలాసనము, పాదహస్తానము, దండాసనము మొదలైన పలు యోగాసనాలను వేయించారు. యోగాసనాలకు ముందు సూక్ష్మవ్యాయమం చేయించబడింది. అదేవిధంగా యోగాసనాల తరువాత ప్రాణాయామం చేయించబడింది.దేవస్థాన పలు శాఖల అధికారులు, పలువిభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, స్థానికులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు.

## ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు గంటన్నర ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.

### :జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

### కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్లు : 912110053, 9121100515.

కడప(విజయ సారథి):జిల్లాలో "మహానాడు" సభా కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 27న ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లా కేంద్రం సమీపంలోని పబ్బాపురంలో "మహానాడు" కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ (కెఓఆర్ఎం) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢ సైన్సెస్, కెఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు కెఎల్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షలు జరుగనున్నాయి. "మహానాడు" నిర్వహించే వేదికకు సమీపంలో ఈ పరీక్షా కేంద్రాలు ఉన్నందున ... ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేసింది. అయితే పరీక్ష రాసే విద్యార్థులు ముందు జాగ్రత్తగా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు.ఒకవేళ ఏదైనా ట్రాఫిక్ సమస్యలు ఎదురైతే.. జిల్లా పోలీసు యంత్రాంగం వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్లు : 9121100531(కమాండ్ కంట్రోల్), 9121100515 (ఎస్డీపివో కడప) కు కాల్ చేసి వారి సహాయం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.ఈ నాలుగు పరీక్షా కేంద్రాలలో ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్న దృష్ట్యా సంబంధిత పరీక్షా కేంద్రాలు కేటాయించబడిన విద్యార్థులు ఏవిధమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోకుండా , ఒత్తిడికి గురికాకుండా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

## గిరిజన వర్గాల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్.

### కర్నూలు జిల్లాలో 07 గ్రామాలు ఎంపిక జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):గిరిజన వర్గాల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ పథకం ద్వారా దేశంలోని 549 జిల్లాల్లోని 63,843 గిరిజన గ్రామాలను మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.. 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం అన్నారు..వ్యక్తిగత మరియు కమ్యూనిటీ స్థాయిలో హౌసింగ్, రోడ్లు, ఎల్పిజి తదితర మౌలిక వసతుల కల్పన, వైద్య ఆరోగ్యము, పోషకాహారము,విద్య, శిక్షణ, విద్యుదీకరణ, కనెక్టివిటీ, ఆర్థిక సాధికారత లక్ష్యాలతో 17 శాఖల ద్వారా ఈ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హ్వాళగుంద మండలం లోని హ్వాళగుంద,కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాలను ఈ పథకం కింద అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

## ఉన్నత విద్యా అభివృద్ధి కోసం ఒక వారం పాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం.. - మే 26 నుండి 31, 2025

ఎమ్మిగనూరు.(విజయ సారథి).నగరంలోని సెయింట్ జాన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ లో, కంప్యూటర్ సైన్స్ ఏఐ విభాగం, ఎన్ఐటి వరంగల్ ?ఈ ఐసిటీ అకాడమి సహకారంతో, భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో, "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఏఐ,ఐఓటి అనే అంశంపై ఒక వారం పాటు (26 మే నుండి 31 మే 2025 వరకు) ఆఫ్ లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎస్ డి పి) నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా, నేడు (26.05.2025) ఎన్ఐటి వరంగల్ కి చెందిన ఫ్యాకల్టీ డా.ఈ. సురేష్ బాబు నాలుగు సెషన్లకు రిసోర్స్ పర్సన్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల నుండి దాదాపు 150మంది అధ్యాపకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. కే సుధాకర్, సి ఎ ఐ విభాగ అధిపతి డా. జీకే వెంకట నరసింహ రెడ్డి, అన్ని విభాగాల అధిపతులు (హెచ్వోడీస్), అధ్యాపకులు పాల్గొన్నారు.




## గ్రేట్ విజన్ సొసైటీ - పరివర్తన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా సాధికారత, మహిళా చైతన్యం మరియు సమిష్టి కృషి,



తిరుపతి(విజయ సారథి):మహిళా సాధికారత, మహిళా చైతన్యం,ప్రగతికి సమిష్టి కృషిసమాజ పురోగతికి మహిళల భాగస్వామ్యం అత్యవసరం. స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానంగా అభివృద్ధి చెందితేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. ఈ వాస్తవాన్ని గుర్తించిన గ్రేట్ విజన్ సొసైటీ మరియు పరివర్తన సంస్థ సంయుక్తంగా మహిళా సాధికారత మరియు మహిళా చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఈ రెండు సంస్థల ఉద్దేశ్యం ఒక్కటే ? మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించి, సమాజానికి విలువైన సేవలను అందించేలా ప్రోత్సహించడం.

**మహిళా సాధికారత అంటే ఏమిటి?:** మహిళా సాధికారత కేవలం ఆర్థిక స్వాతంత్ర్యం మాత్రమే కాదు. ఇది మహిళలు తమ జీవితాలపై పూర్తి నియంత్రణ కలిగి ఉండటం, తమ గురించి తాము నిర్ణయాలు తీసుకోవడం, విద్య, ఆరోగ్యం, ఉపాధి, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలను పొందడం. ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటం వల్ల మహిళలు తమ కుటుంబాలకు, సమాజానికి మరింతగా తోడ్పడగలరు. గ్రేట్ విజన్ సొసైటీ - ఉమా మరియు పరివర్తన సంస్థలు మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు, చిన్న తరహా వ్యాపారాలకు ప్రోత్సాహం వంటివి అందించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాయి.


**మహిళా చైతన్యం ప్రాముఖ్యత :** సాధికారతకు పునాది చైతన్యం. మహిళలు తమ హక్కుల గురించి, బాధ్యతల గురించి తెలుసుకోవాలి. సమాజంలో తమ స్థానం గురించి, తమపై జరుగుతున్న వివక్ష గురించి అవగాహన కలిగి ఉండాలి. ఈ చైతన్యం ద్వారానే వారు అన్యాయాలను ఎదిరించి, తమ కోసం, తమ తోటి మహిళల కోసం నిలబడగలరు. మహిళా చైతన్య కార్యక్రమాల ద్వారా గ్రేట్ విజన్ సొసైటీ - ఉమా మరియు పరివర్తన సంస్థలు మహిళలకు చట్టపరమైన సలహాలు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన, బాల్య వివాహాలు, వరకట్నం వంటి సామాజిక దురాచారాలపై పోరాటం వంటి విషయాలపై శిక్షణ ఇస్తున్నాయి. ఇది మహిళలను తమ సమస్యల పట్ల స్పందించేలా చేసి, పరిష్కారాల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహిస్తుంది.

**సమిష్టి కృషి ? ప్రగతికి మార్గం :** వ్యక్తిగత సాధికారత, చైతన్యం ఎంత ముఖ్యమో, సమిష్టి కృషి అంతకంటే ముఖ్యం. మహిళలు ఒకరికొకరు మద్దతు ఇచ్చుకుంటూ, సంఘటితంగా ముందుకు సాగితేనే పెద్ద మార్పులను తీసుకురాగలరు. గ్రేట్ విజన్ సొసైటీ మరియు పరివర్తన సంస్థలు మహిళా సంఘాలను ఏర్పాటు చేయడంలో, మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ సంఘాల ద్వారా మహిళలు తమ అనుభవాలను పంచుకుంటారు, ఒకరికొకరు సహాయం చేసుకుంటారు మరియు సామాజిక సమస్యలపై సమిష్టిగా పోరాడతారు. ఉదాహరణకు, ఒక గ్రామంలో మహిళలు సంఘటితమై మంచినీటి సమస్యను పరిష్కరించడం లేదా పాఠశాల సౌకర్యాలను మెరుగుపరచడం వంటివి చేయగలరు. ఇలాంటి సమిష్టి కృషే స్థానిక స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రగతికి దోహదపడుతుంది.

**ముగింపు:** మహిళా సాధికారత, మహిళా చైతన్యం మరియు సమిష్టి కృషి అనేవి సమాజ అభివృద్ధికి మూడు మూలస్తంభాలు. గ్రేట్ విజన్ సొసైటీ మరియు పరివర్తన సంస్థల ఈ సంయుక్త కృషి నిజంగా ప్రశంసనీయం. ఈ సంస్థలు మహిళలకు కేవలం అవకాశాలను కల్పించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, సమాజంలో వారికి తగిన గౌరవాన్ని అందించేందుకు కృషి చేస్తున్నాయి. మహిళలు శక్తివంతమై, చైతన్యవంతులై, సమిష్టిగా ముందుకు సాగినప్పుడే ఒక బలంగా, సమానత్వంతో కూడిన సమాజం ఆవిర్భవిస్తుంది. ఈ కృషి నిరంతరం కొనసాగితే, మన దేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదు అనడంలో ఎటువంటి సందేహం లేదు. రెండు సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి ఎస్ బాబు మరియు పళ్ళమ్ అమర్నాథ్ లు సోమవారం మహిళా సాధికారత మరియు దాని ఆవశ్యకతపై సమావేశం గ్రేట్ విజన్ సొసైటీ కార్యాలయం నందు ఏర్పాటు చేశారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### - ఐగాట్ కోర్సులను పూర్తి చేయండి :జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



నంద్యాల(విజయ సారథి):ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం అధిక వర్షాలు, ఐగాట్ కోర్సు పూర్తి పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ తీగలు జారిపోవడం, మట్టి మిద్దెలు కూలిపోవడం వల్ల ప్రాణా నష్టం సంభవించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని పరిశుభ్రం చేసేందుకు ఈఓఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, పారిశుద్ధ్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహిస్తామని సిబ్బంది అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఈఓ, డిపిఓ, డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐగాట్ కర్మయోగి యాప్ లో అందిస్తున్న వివిధ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ మిషన్ కర్మయోగి ద్వారా ప్రభుత్వ సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్ లో చాలా రకాల కోర్సులను అందించడం జరుగుతోందని అందులో 3 తప్పనిసరి కోర్సులను ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తీర్ణత సాధించాలని తద్వారా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందండి.


### - జూన్ 5వ తేదీన బనగానపల్లిలో కెజిఆర్ డిగ్రీ కళాశాల జాబ్ మేళా :జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




నంద్యాల(విజయ సారథి):ఉపాధి అవకాశాల కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.×ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తద్వారా ఎంతో మంది యువత ఉపాధి పొందడం జరిగిందన్నారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు కల్పించడం జరుగుతుందన్నారు. జూన్ నెల 5వ తేదీన బనగానపల్లి నియోజకవర్గంలో కెజిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు 15 ప్రైవేటు కంపెనీల యూనిచార్మ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, డైకిన్, క్వెస్ కార్ప్ , అన్నపూర్ణ ఫైనాన్స్ లిమిటెడ్, మెడ్ ప్లస్, ఆర్బిఎస్ ట్రాన్స్మిషన్, జొమాటో, దొడ్ల డైరీ, అమిటి మార్కెటింగ్, ఆల్ డిక్సన్ టెక్నాలజీ, హెటిరో, యాక్సిస్ బ్యాంక్, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, అమెజాన్ కు చెందిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ (మెకానికల్), బి/డి/ఎం ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరములకు సంబంధించి 8688651650, 9705998056 నెంబర్లకు లేదా వెబ్సైట్లో సంప్రదించాలన్నారు.×

## ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీగా ముని చంద్రారెడ్డి.

తిరుపతి(విజయ సారథి):తిరుపతిలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీగా ముని చంద్రారెడ్డి ని ఇప్పుడు దినపత్రిక,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తిరుపతి కరకంబాడి రోడ్డులోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష యాదవ్, టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొనగా, విశిష్ట అతిథులుగా బిజేపి సీనియర్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, బిజేపి చంద్రగిరి ఇంచార్జ్ మేడసాని పురుషోత్తమ నాయుడు, కార్పొరేటర్ అన్న అనిత యాదవ్, జోష్ ప్రాపర్టీస్ ఎండి డాక్టర్ ఈశ్వర్ ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యార్లపల్లి గోపి, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చెల్లుబోయిన శ్రీనివాసులు, యూనియన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్, రాష్ట్ర సీనియర్ నాయకులు కల్లుపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అతిథులు మాట్లాడుతూ మీడియా వారికి అన్ని విధాల అండగా వుంటామన్నారు. సమాజంలోని సమస్యలని అన్వేషించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా పాత్ర మరువలేనిదన్నారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ మీడియా సమస్యల పరిష్కరమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నామని వివరించారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇప్పించేందుకు ప్రభుత్వం నుండి రావల్సిన రాయితీల విషయంపై ప్రధానంగా దృష్టి సారించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మునుచంద్రారెడ్డి మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ పదవినీ జర్నలిస్టుల ప్రయోజనాలకి ఉపయోగిస్తానని అలాగే నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న నా మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com